తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

ఎడిటర్ : గద్దం నాగరాజు
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
శనివారం
30 నవంబర్ 2024
సంపుటి : 02
సంచిక : 165
పేజీలు : 12
వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna




# వెనక్కి తగ్గిన రేవంత్ సర్కార్

లగచర్ల భూసేకరణ రద్దు

- లగచర్ల ఫార్మా విలేజి పై వెనక్కి తగ్గిన ప్రభుత్వం
- నోటిఫికేషన్ ఉపసంహరించుకున్న ప్రభుత్వం
- స్థానికుల వ్యతిరేకత ప్రధాన కారణం
- ఇండిస్ట్రియల్ కారిడార్ పేరుతో మరో ప్రయత్నం
- టెక్స్టైల్ కంపెనీలపై సర్కారు దృష్టి

(తరంగాలు) హైదరాబాద్

రాష్ట్ర ప్రభుత్వం వికారాబాద్ జిల్లా లగచర్ల ఫార్మా కంపెనీల భూసేకరణ నోటిఫికేషన్‌ను రద్దుచేసింది. నోటిఫికేషన్‌ను ఉపసంహరించుకుంటూ శుక్రవారం ఉత్తర్వులు ఇచ్చింది. లగచర్లలోని -మిగతా 2 లో



## తెలంగాణ రాష్ట్ర సమితికి జన్మస్థలం కరీంనగర్

- పరిస్థితుల కారణంగా మరోసారి పోరుబాట
- రాష్ట్ర సాధనలో కేసీఆర్ కృషి అనన్యసామాన్యం
- మాజీ మంత్రి కేటీఆర్

(తరంగాలు)హైదరాబాద్,

తెలంగాణ రాష్ట్ర సమితికి జన్మస్థలం కరీంనగర్ అనిపార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. కరీంనగర్ జిల్లా అలుగునూరు చౌరస్తాలో శుక్రవారం నిర్వహించిన దీక్షా దివస్ కార్యక్రమానికి కేటీఆర్ హాజరై ప్రసంగించారు. రాష్ట్రంలోని పరిస్థితుల కారణంగా మరోసారి పోరాట బాట పట్టాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. తెలంగాణ ఉద్యమంలో -మిగతా 2 లో




## వాతావరణానికి అనుగుణంగా పంటలు పండించాలి

- బోనస్ వల్ల కష్టపడే రైతులకే ఫలితం దక్కుతుంది
- బోనస్ తీసుకున్న రైతుల్లో ఆనందం
- రైతుబంధు కంటే బోనస్సే ఇవ్వాలని రైతుల అభిప్రాయం
- రైతులంటే అందరికీ దానం చేసే జాతి
- రైతు పండుగ వేదికలో ?తుమ్మల నాగేశ్వరరావు

(తరంగాలు) హైదరాబాద్,

రైతులంటే అందరికీ దానం చేసే జాతి అని, వాతావరణానికి అనుగుణంగా అన్నదాతలు పంటలు పండించాలని స్టేట్? అగ్రికల్చర్? మినిస్టర్? తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా అమిస్తాపూర్‌లో జరిగిన రైతు పండుగ వేదికగా మంత్రి తుమ్మల మాట్లాడారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు మహబూబ్‌నగర్‌కు జీవనాడిగా అభివర్ణించారు. పాలమూరుకు వలసల -మిగతా 2 లో



## పాత పద్ధతిలోనే టెన్త్ పరీక్షలు

- వచ్చే విద్యాసంవత్సరంలో ఇంటర్నల్ మార్కుల ఎత్తివేత
- గ్రేడింగ్ విధానంలో మార్పులేదు : విద్యాశాఖ సవరణ ఉత్తర్వులు జారీ

(తరంగాలు) హైదరాబాద్

పదోతరగతి వార్షిక పరీక్షల నిర్వహణలో మార్పులు చేసిన రాష్ట్ర ప్రభుత్వం వెనక్కి తగ్గింది. ప్రస్తుత విద్యాసంవత్సరంలో పాత పద్ధతిలోనే పదో తరగతి పరీక్షలను నిర్వహిస్తామని స్పష్టం -మిగతా 2 లో


# ఐక్యతే మన ఆయుధం



- పార్టీలో క్రమశిక్షణ చాలా అవసరం
- ఎట్టి పరిస్థితుల్లోనూ అందరం ఐక్యంగా ఉండాలి
- పార్టీ విజయమే తమ గెలుపుగా భావించాలి
- పార్టీ బలంపైనే మన శక్తి ఆధారపడి ఉంటుంది
- మూడు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు ఆశించినట్లుగా లేవు
- ఈవీఎంలపై పలు అనుమానాలు ఉన్నాయి
- కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే
- సీడబ్ల్యూసీ సమావేశంలో కీలక నిర్ణయాలు

(తరంగాలు)న్యూఢిల్లీ,

కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కఠిన నిర్ణయాలు అవసరమని ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే స్పష్టం చేశారు. ఎన్నికల ప్రక్రియలో భాగంగా ఉపయోగిస్తున్న ఈవీఎంలపై కూడా పలు అనుమానాలు ఉన్నాయని ఆయన అభిప్రాయపడ్డారు. శుక్రవారం దిల్లీలో జరిగిన సీడబ్ల్యూసీ సమావేశంలో కాంగ్రెస్ జాతీయ -మిగతా 2 లో



## తెలంగాణ గజ..గజ

-పెరిగిన చలి తీవ్రత
-న్యాల్కల్‌లో 7.9 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రతగా నమోదు

హైదరాబాద్,

రాష్ట్రంలో చలి తీవ్రత పెరగుతున్నది. సంగారెడ్డి జిల్లాలోని న్యాల్కల్‌లో రాష్ట్రంలోనే అత్యల్ప ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. శుక్రవారం ఉదయం న్యాల్కల్‌లో 7.9 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రత రికార్డయింది. కోహిర్‌లో -మిగతా 2 లో



## రాష్ట్రవ్యాప్తంగా దీక్షా దివస్ సక్సెస్

- సిద్దిపేటలో తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసిన హరీశ్‌రావు

(తరంగాలు)హైదరాబాద్,

తెలంగాణ రాష్ట్ర సాధన కోసం బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్షకు దిగి నేటితో 15 ఏళ్లు పూర్తయిన సందర్భంగా బీఆర్ఎస్ శ్రేణులు రాష్ట్రవ్యాప్తంగా దీక్షా దివస్ జరుపుతున్నాయి. ఈ సందర్భంగా అన్ని జిల్లా కేంద్రాల్లో వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ర్యాలీలు, సామాజిక, సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతున్నాయి. సిద్ధిపేటలో మాజీ మంత్రి హరీష్‌రావు తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. జిల్లా కేంద్రంలోని రంగదాంపల్లిలో అమరులవీరుల -మిగతా 2 లో

## కాకినాడలో ఇల్లీగల్ వ్యవహారాల అంతు తేలుస్తాం



- అధికారులు అలసత్వం వహిస్తే ఊరుకునేదిలేదు
- డిప్యూటీ సీఎంగా ఉన్న నాకే సహకరించడం లేదు..
- కేంద్రానికి లేఖ రాస్తా: పవన్ కల్యాణ్ ఆగ్రహం
- యాంకరేజ్ పోర్టులో పర్యటించిన పవన్ కల్యాణ్

(తరంగాలు)అమరావతి,

కాకినాడ యాంకరేజ్ పోర్టు అక్రమార్కులకు అడ్డాగా మారింది. కొన్ని ముఠాలు రేషన్ బియ్యం సహా పలు రకాల వస్తువులను ఓడలో విదేశాలకు తరలిస్తున్నాయి. ఈ విషయం తెలుసుకున్న కాకినాడ కలెక్టర్ షాన్ మోహన్ రెండు రోజుల క్రితం సముద్రంలో బియ్యంలోడ్ వెళ్తున్న ఓడను ఛేజ్ చేశారు. సినీఫక్కీలో సముద్రంలోనే ఓడను నిలిపివేసి తనిఖీలు -మిగతా 2 లో

తరంగాలు జాతీయ దిన పత్రిక Tharangalu Daily News Paper RNI. TELTEL / 2022 / 83463

# వెనక్కి తగ్గిన రేవంత్ సర్కార్..

(మొదటి తరువాయి)

580 మంది రైతులకు చెందిన 632 ఎకరాలను సేకరించాలని గతంలో సర్కారు నిర్ణయించిన సంగతి తెలిసిందే. గత ఆగస్టు 1న ఈ నోటిఫికేషన్‌ను జారీ చేసిన ప్రభుత్వం రైతుల ఆందోళనల నేపథ్యంలో వెనక్కి తీసుకుంది.

అసలు జరిగిందేంటి?

ఔషధ పరిశ్రమల ఏర్పాటుకు భూసేకరణ నిమిత్తం వికారాబాద్ జిల్లా దుద్యాల మండలం లగచర్ల గ్రామంలో నిర్వహించతలపెట్టిన గ్రామసభ గందరగోళమైంది. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ప్రాతినిథ్యం వహిస్తున్న కొడంగల్ నియోజకవర్గంలో జరిగిన ఈ ఘటన రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన సంగతి తెలిసిందే. భూసేకరణకు వ్యతిరేకంగా స్థానిక రైతులు గత కొంతకాలంగా నిరసనలు కొనసాగిస్తున్నారు. ఈ క్రమంలో ప్రజాభిప్రాయ సేకరణ కోసం గ్రామసభ నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. జిల్లా కలెక్టర్ సహా ముఖ్య అధికారులంతా అక్కడికి వెళ్లారు. ఆ సమయంలో వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్, అదనపు కలెక్టర్ లింగ్యానాయక్, సబ్‌కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్, కొడంగల్ ఏరియా డెవలప్‌మెంట్(కడా) ప్రత్యేకాధికారి వెంకట్‌రెడ్డిని ఆయా గ్రామాల రైతులు ఘేరావ్ చేశారు. ఈ సందర్భంగా ఉద్రిక్తత చోటుచేసుకుంది. దాడిలో పలువురు అధికారులకు గాయాలయ్యాయి. దీనిపై పోలీసులు కేసు నమోదు చేశారు. మాజీ ఎమ్మెల్యేతో సహా పలువురిని అరెస్ట్ చేసి జైలుకు పంపారు. అధికార, ప్రతిపక్షాల మధ్య ఈ విషయమై వాదోపవాదాలు, పరస్పర ఆరోపణల మధ్య రాష్ట్రవ్యాప్తంగా రాజకీయం వేడెక్కింది. ఈ పరిస్థితుల్లో క్షేత్రస్థాయి పర్యటనకు వెళ్లిన వామపక్షాలు ప్రజలతో నేరుగా చర్చించడం, ఆపైన ప్రజాభిప్రాయాన్ని ముఖ్యమంత్రికి విన్నవించడం జరిగింది. ఈ పరిణామాల నేపథ్యంలో లగచర్ల భూసేకరణ నోటిఫికేషన్‌ను ప్రభుత్వం ఉపసంహరించుకోవడం గమనార్హం.

**మరో పేరుతో నోటిఫికేషన్?**

ఫార్మా పరిశ్రమలను వ్యతిరేకిస్తూ ఆందోళన చేసిన రైతులను మెప్పించేందుకు సర్కారు ప్రయత్నిస్తున్నట్టు సమాచారం. లగచర్ల, హకీంపేట్, పోలేపల్లి గ్రామాల్లో చేసేందుకు మరో రూపంలో భూసేకరణ నోటిఫికేషన్ జారీచేయనుందని తెలిసింది. ఇండిస్ట్రీయల్ కారిడార్ పేరుతో ఇతర పరిశ్రమలను ఏర్పాటుచేసేందుకు ప్రభుత్వం రంగం సిద్ధం చేస్తున్నది. ఇతర కంపెనీలైతే పర్యావరణ కాలుష్యం ఉండబోదనీ, యువతకు భారీగా ఉద్యోగావకాలు వచ్చే అవకాశంముంటుందని ప్రభుత్వం భావిస్తున్నట్టు ప్రచారం జరుగుతున్నది. ప్రధానంగా టెక్స్‌టైల్ కంపెనీలకు ప్రాధాన్యత ఇచ్చే యోచనలో ప్రభుత్వం ఉన్నట్టు తెలిసింది.

# తెలంగాణ రాష్ట్ర సమితికి జన్మస్థలం కరీంనగర్

(మొదటి తరువాయి)

కేసీఆర్ కృషి అనన్య సామాన్యమైనదని కేటీఆర్ కొనియాడారు. కేసీఆర్ పదవులు ఆశించకుండా తెలంగాణ కోసం కృషి చేశారని తెలిపారు. కేసీఆర్ అనేది పేరు కాదు.. తెలంగాణ పోరు అని పేర్కొన్నారు. కేసీఆర్ పోరాటంతోనే తెలంగాణ సాధించామని తెలిపారు. కానీ ఆనాడు ఉద్యమంలో అడ్రస్ లేని వాళ్లు ఇవాళ తెలంగాణ గురించి మాట్లాడుతున్నారని విమర్శించారు. ఆనాడు ఉద్యమంలో మన మీదకు తుపాకీ తీసుకొచ్చినోడు ఇవాళ మాట్లాడుతున్నాడని రేవంత్ రెడ్డిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సోనియా గాంధీ తెలంగాణ ఇవ్వకపోతే మీరు నాంపల్లి దర్గా దగ్గర అడుక్కుతినే వాళ్లని తెలంగాణ ప్రజల గురించి మాట్లాడుతున్నారని అన్నారు. రేవంత్ రెడ్డి ఇవాళ అదృష్టవంతుడు.. అధికారం ఆయన దగ్గర ఉందని కేటీఆర్ అన్నారు. అధికారం నీ దగ్గర ఉండొచ్చు కానీ.. తెలంగాణ ప్రజల అభిమానం మాత్రం కేసీఆర్‌కు, గులాబీ జెండాకే ఉందని స్పష్టం చేశారు. ఆరు గ్యారంటీలు, 420 హామీలు ఇచ్చి అరచేతిలో వైకుంఠం చూపించారని కాంగ్రెస్ నాయకులపై మండిపడ్డారు. దొంగ మాటలు, నంగనాచి కబుర్లు చెప్పి నువ్వు గెలవచ్చు కానీ.. ఏ రోజుకైనా తెలంగాణ చరిత్ర రాసిన రోజు కేసీఆర్ హిమాలయ పర్వతమంతా ఎత్తులో ఉంటే.. కనీసం ఆయన కాలి గోటికి కూడా సరిపోని పాత్రలో ఉంటావనేది అక్షర సత్యమని చెప్పారు. దమ్ముంటే నీ ఏడాది పాలనపై ప్రజలు ఏమనుకుంటున్నారో తెలుసుకునేందుకు రాష్ట్రంలోని ఏ ఊరికైనా, ఏ తండాకైనా, ఏ బస్తీకైనా వెళ్లమని సవాలు విసిరారు. కాంగ్రెస్ ఏడాది పాలనతో తెలంగాణలో ఏ ఒక్క వర్గం కూడా సంతోషంగా లేరని కేటీఆర్ అన్నారు. ఆఖరకు గురుకులాల్లో ఉండే పిల్లలు కూడా ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి వచ్చిందని విమర్శించారు. హాస్టల్‌లో బువ్వ తిని ఆస్పత్రి పాలయ్యే పరిస్థితి ఉందని మండిపడ్డారు. హాస్టల్ విద్యార్థులు తిండి కోసం అలమటిస్తున్నారని అన్నారు. ఇది ఏడాది పాలనలో రాష్ట్ర పరిస్థితి అని అన్నారు. ఈ పాటి దానికి విజయోత్సవాలు చేసుకుంటున్నారని మండిపడ్డారు. వచ్చే నాలుగేళ్లు ప్రజల పక్షాన ఉద్యమిద్దామని బీఆర్ఎస్ శ్రేణులకు కేటీఆర్ పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలయ్యే వరకు పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ప్రజలకు బీఆర్ఎస్ అండగా ఉంటుందని తెలిపారు.

## వాతావరణానికి అనుగుణంగా
# పంటలు పండించాలి

(మొదటి తరువాయి)

జిల్లా అనే పేరు ఉందని, ఇకపై పాలమూరుకు వేరే ప్రాంతాల నుంచి వలసలు రావాలని కోరారు. ఇక్కడి నుంచి వెళ్లకూడదన్న ఆయన, రైతులకు ఎన్ని బాధలున్నాయో.. ప్రభుత్వానికి అన్ని సమస్యలున్నాయని పేర్కొన్నారు. వచ్చే నాలుగేళ్లలో మహబూబ్‌నగర్‌లోని ప్రాజెక్టులన్నీ పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఇరిగేషన్ ప్రణాళిక రూపొందించాల్సి ఉందని, రాష్ట్రానికి పెట్టుబడి పెట్టే జిల్లా మహబూబ్‌నగర్ కావాలని ఆకాంక్షించారు. బోనస్ తీసుకున్న రైతులు ఆనందంగా ఉన్నారన్న మంత్రి, బోనస్ వల్ల రైతుకు రూ.12 వేల నుంచి రూ.15వేలు వస్తున్నాయని స్పష్టంచేశారు. బోనస్ వల్ల కష్టపడే రైతులకే ఫలితం దక్కుతుందని, రైతుబంధు కంటే బోనస్ బాగుందని కొందరు రైతులు చెబుతున్నారని వ్యాఖ్యానించారు. ఒకానొక సందర్భంలో రైతుబంధు కాదు, బోనస్ ఇవ్వాలని రైతులు అంటున్నారని పలికారు. రైతుల అనుభవాల ప్రకారం నిర్ణయాలు తీసుకుంటామన్న ఆయన, రైతుకు మేలు చేసే నిర్ణయాలు తీసుకుంటామని పేర్కొన్నారు. అన్నదాతలు తమకు ఏ పథకం మంచిదో చెబితే, ఆ స్కీములనే కొనసాగిస్తామని అన్నారు. అన్నీ చేస్తామని కల్లబొల్లి కబుర్లు చెప్పమన్న తుమ్మల, అది చేస్తాం.. ఇది చేస్తాం.. అని రైతులను ఆశలు పల్లకిలో ఊరేగించమని పునరుద్ఘాటించారు. న్యాయంగా, ధర్మంగా ప్రభుత్వం చేయాల్సిందంతా చేస్తామని మంత్రి తుమ్మల అన్నారు. ధాన్యం కొనుగోళ్ల విషయంలో రైతుల ఆత్మస్థైర్యం దెబ్బతీసేందుకు ప్రతిపక్షాలు ప్రయత్నిస్తున్నాయని మంత్రి తుమ్మల తీవ్రంగా ఆరోపించారు. అంతకముందు జరిగిన సభల్లో మంత్రి మాట్లాడుతూ, సన్నబియ్యానికి బోనస్ కచ్చితంగా ఇస్తామని డిసెంబరు 7లోగా రైతు రుణమాఫీ ప్రక్రియ పూర్తి చేస్తామని, కేబినెట్ సబ్–కమిటీ రిపోర్ట్? వచ్చిన తర్వాత రైతుభరోసా ఇస్తామని హామీ ఇచ్చారు. బీఆర్ఎస్, బీజేపీలు ఆయా పార్టీలో అంతర్గత ఆధిపత్యం కోసమో అధికారంలోకి రావాలన్న ఆత్రుతలోనో రైతాంగాన్ని బలిపెట్టవద్దని మంత్రి తీవ్రంగా ధ్వజమెత్తారు.

# ఐక్యతే మన ఆయుధం

(మొదటి తరువాయి)



అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కీలక వ్యాఖ్యలు చేశారు.మహారాష్ట్ర, హరియాణా అసెంబ్లీ ఎన్నికల్లో ఊహించని దెబ్బ తగలడంపై కాంగ్రెస్ లోతుగా విశ్లేషిస్తోంది. పార్టీలో ఐక్యత లేకపోవడం, ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకోవడం వంటివి ఎన్నికల్లో కాంగ్రెస్‌ను దెబ్బకొట్టాయని, ఈ విషయంలో కఠిన క్రమశిక్షణ అవసరమని ఖర్గే అభిప్రాయపడ్డారు. కలిసికట్టుగా పోరాడకుండా, ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటుంటే ప్రత్యర్థులను ఎలా ఓడించగలం? అని ప్రశ్నించారు. కఠిన నిర్ణయాలు తీసుకోవడం అవసరమన్న ఖర్గే, ఈ ఫలితాల నుంచి ఇప్పటికైనా పాఠాలు నేర్చుకోవాలని పార్టీ నేతలకు హితబోధ చేశారు. "పార్టీలో క్రమశిక్షణ చాలా అవసరం. ఎట్టి పరిస్థితుల్లోనూ అందరం ఐక్యంగా ఉండాలి. ఇదే మన ఆయుధం. పార్టీ విజయమే తమ గెలుపు అని ప్రతి ఒక్కరూ అనుకోవాలి. పార్టీ బలంపైనే మన శక్తి ఆధారపడి ఉంటుందని భావించాలి. లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ తన పనితీరుతో నూతనోత్సాహంతో పునరాగమనం చేసింది. మూడు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు మాత్రం పార్టీ ఆశించినట్లుగా లేవు. ఇండియా కూటమి పార్టీలు నాలుగు రాష్ట్రాలకు గాను రెండు రాష్ట్రాల్లో ప్రభుత్వాలను ఏర్పాటు చేశాయి. కానీ మన పార్టీ పనితీరు ఆశించిన విధంగా లేదు. ఇది భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీకి సవాల్‌గా మారతుంది" అని ఖర్గే తేల్చి చెప్పారు."సమయానుకూలంగా వ్యూహరచన చేసి పార్టీని బలోపేతం చేసేందుకు నేతలంతా మరింతగా కష్టపడాలి. అసెంబ్లీ ఎన్నికలకు కచ్చితంగా ఏడాది ముందు నుంచే సిద్ధం కావాలి. ఓటర్ల జాబితాలను పరిశీలించాలి. ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు (%జుఎవీ%) ఎన్నికల ప్రక్రియను అనుమానాస్పదంగా మార్చాయి. ఎన్నికలు స్వేచ్ఛగా, నిష్పాక్షికంగా జరిగేలా ఎలక్షన్ కమిషన్? వ్యవహరించాలి. లోక్‌సభ ఎన్నికల్లో మహారాష్ట్రలో మహావికాస్ అఘాడీ (ఎంవీఏ) కూటమి సాధించిన ఫలితాలు, ఆ తర్వాత జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లోని ఫలితాలు చూసి రాజకీయ విశ్లేషకులు కన్‌ఫ్యూజన్‌లో పడ్డారు" అని ఖర్గే అన్నారు. "కాంగ్రెస్ కచ్చితంగా ఎన్నికల వ్యూహాన్ని మెరుగుపరుచుకోవాలి. క్యాంపెయిన్‌ను మెరుగుపరిచేందుకు, తప్పుడు సమాచారాన్ని ఎదుర్కోవడానికి మెరుగైన మార్గాలను అభివృద్ధి చేసుకోవాలి. దేశంలో ప్రజల ఎజెండాను అమలు చేసేందుకు కాంగ్రెస్ అధికారంలోకి రావడం చాలా ముఖ్యం. లోక్‌సభ ఎన్నికల్లో మంచి ఫలితాలు సాధించిన తర్వాత జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్? పార్టీ ఆశించిన ఫలితాలు సాధించలేదు. ఇది పెద్ద కుదుపే అని చెప్పవచ్చు. కనుక పార్టీ బలోపేతానికి కఠినమైన చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది. ఈ ఫలితాలతో నిరాశ చెందడం కాకుండా, పార్టీని బలోపేతం చేసేందుకు క్షేత్రస్థాయి నుంచి ఏఐసీసీ వరకు మార్పులు తీసుకురావాలి" అని ఖర్గే సూచించారు.

# పాత పద్ధతిలోనే టెన్త్ పరీక్షలు

(మొదటి తరువాయి)

చేసింది. 20 ఇంటర్నల్ మార్కులుంటాయని వివరించింది. 80 మార్కులకే వార్షిక పరీక్షలను నిర్వహిస్తామని వివరించింది. ఈ మేరకు విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశం శుక్రవారం సవరణ ఉత్తర్వులను జారీ చేశారు. ప్రస్తుత విద్యాసంవత్సరంలో 20 ఇంటర్నల్ మార్కులను ఎత్తివేస్తున్నట్టు గురువారం ప్రకటించిన విషయం తెలిసిందే. వంద మార్కులకు వార్షిక పరీక్షలుంటాయని ప్రకటించిన మరుసటి రోజే వెనక్కి తగ్గడం గమనార్హం. ప్రస్తుత విద్యాసంవత్సరంలో పాత పద్ధతిలోనే పదో తరగతి వార్షిక పరీక్షలను నిర్వహిస్తామని తెలిపారు. వచ్చే విద్యాసంవత్సరం (2025–26) నుంచి 20 ఇంటర్నల్ మార్కులను ఎత్తివేస్తున్నట్టు ప్రకటించారు. వంద మార్కులకు వార్షిక పరీక్షలను నిర్వహిస్తామని స్పష్టం చేశారు. ప్రస్తుత విద్యాసంవత్సరం నుంచే గ్రేడింగ్ విధానాన్ని అమలు చేస్తామని తెలిపారు. గ్రేడింగ్ విధానం అమల్లో ఎలాంటి మార్పు లేదని వివరించారు. పదో తరగతి పరీక్షల్లో చేసిన మార్పుల పట్ల ఉపాధ్యాయ, విద్యార్థి సంఘాల నుంచి విమర్శలు వచ్చిన విషయం తెలిసిందే. ప్రయివేటు పాఠశాలల యాజమాన్యాల నుంచి కూడా వ్యతిరేకత వచ్చింది. దీంతో రాష్ట్ర ప్రభుత్వం వెనక్కి తగ్గడం గమనార్హం. అయితే ప్రస్తుత విద్యాసంవత్సరం నుంచే పదో తరగతి వార్షిక పరీక్షల్లో 24 పేజీల బుక్‌లెట్‌ను ఇచ్చే విధానం అమల్లోకి రానుంది. ఫిజికల్ సైన్స్, బయలాజికల్ సైన్స్ పేపర్లకు మాత్రం 12 పేజీల చొప్పున వేర్వేరుగా బుక్‌లెట్‌లను ఇస్తారు.

## తెలంగాణ
# గజ..గజ

(మొదటి తరువాయి)

9.2 డిగ్రీలు, గుమ్మడిదలలో 9.2, సత్వార్‌లో 9.3, మెదక్ జిల్లా శివ్వంపేటలో 8.9, సిద్దిపేట జిల్లా పోతిరెడ్డిపేటలో 10.9 డిగ్రీలు నమోదయింది. ఇక ఆదిలాబాద్‌లో 9.7 డిగ్రీలు, పటాన్‌చెరులో 12.2, హనుమకొండలో 13.5, రామగుండంలో 13.8, నిజామాబాద్‌లో 14.3 డిగ్రీల చొప్పున ఉష్ణోగ్రతలు రికార్డయ్యాయి. కాగా, రాష్ట్రంలోని 31 జిల్లాల్లో 15 డిగ్రీలలోపు ఉష్ణోగ్రతలు నమోదు కావడం చలి తీవ్రతకు అద్దంపడుతున్నది. ఉదయం 8 దాటినా ప్రజలు ఇండ్ల నుంచి బయటకు రావాలంటే వణికిపోతున్నారు. చలిమంటలు వేసుకుని కాచుకుంటున్నారు. గురువారం ఆదిలాబాద్ జిల్లా భీమ్‌పూర్–టీలో అత్యల్పంగా 8.7 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైన విషయం తెలిసిందే. కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (యూ)లో 8.8 డిగ్రీలు, సంగారెడ్డి జిల్లా న్యాల్‌కల్‌లో 9.4 డిగ్రీలు, మెదక్ జిల్లా శివ్వంపేటలో 9.5 డిగ్రీలు, రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నంలో 10 డిగ్రీల చొప్పున ఉష్ణోగ్రత నమోదైంది. నిజామాబాద్ జిల్లా జుక్కల్‌లో 10.4 డిగ్రీలు, సిద్దిపేట జిల్లా కోట్‌గిరిలో 10.4, కొండపాకలో 10.6 డిగ్రీలు, నిర్మల్ జిల్లా పెంబిలో 10.7 డిగ్రీలు, వికారాబాద్ జిల్లా మరిపల్లిలో 10.8 డిగ్రీల చొప్పున ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

# కాకినాడలో ఇల్లీగల్ వ్యవహారాల అంతు తేలుస్తాం

(మొదటి తరువాయి)

చేశారు. 5 కంటైనర్లలో విదేశాలకు తరలిస్తోన్న 38వేల టన్నుల బియ్యాన్ని పట్టుకున్నారు. వీటిలో 640 టన్నుల రేషన్ బియ్యాన్ని గుర్తించారు. ఓడను కస్టమ్స్ అధికారుల బోట్లకు కట్టేసి కాకినాడ పోర్టుకు తీసుకొచ్చి దర్యాప్తు చేస్తున్నారు. ఓడలో భారీ ఎత్తున రేషన్ బియ్యం పట్టుబడ్డ విషయం తెలుసుకున్న డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కాకినాడ పోర్టును సందర్శించారు. మంత్రి నాదెండ్ల మనోహర్‌తో కలిసి బోటులో సముద్రం లోపలికి వెళ్లారు. కలెక్టర్ షాన్ మోహన్ పట్టుకున్న రేషన్ బియ్యాన్ని పరిశీలించారు. యాంకరేజ్ పోర్టు నుంచి టన్నుల కొద్దీ రేషన్ బియ్యం అక్రమంగా రవాణా అవుతుంటే ఏం చేస్తున్నారని అధికారులపై మండిపడ్డారు పవన్ కల్యాణ్. పోర్ట్ ఆఫీసర్ ధర్మ శాస్త్ర, డీఎస్పీ రఘు వీర్, సివిల్ సప్లై %ణూా% ప్రసాద్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక ఎమ్మెల్యే వనమాడి కొండబాబుకి సైతం పవన్ కల్యాణ్ చురకలు అంటించారు. పోర్టులో అక్రమాలు జరుగుతుంటే మౌనంగా ఉంటే ఎలా అని ప్రశ్నించారు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్.. అధికారుల తీరుపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అసహనం వ్యక్తం చేశారు. పట్టుబడ్డ బియ్యాన్ని పరిశీలించేందుకు వెళ్లిన తనకు అధికారులు సరిగా సహకరించలేదన్నారు పవన్ కల్యాణ్. బియ్యం అక్రమ రవాణా ముఠా వేళ్లూనుకుపోయినట్టు కనిపిస్తుందన్నారు. కాకినాడ తీరంలో భద్రత పేలవంగా ఉందన్న డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్.. భద్రతపై కేంద్రానికి లేఖ రాస్తానన్నారు.. అధికారుల పేర్లను సేకరించాలని అధికారులను ఆదేశించారు.. కాకినాడ పోర్టు స్మగ్లింగ్‌కు అడ్డాగా మారిందని.. స్మగ్లింగ్ అనేది కేవలం బియ్యంతో ఆగదంటూ పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. వంద కిలోల %=ణశ% తీసుకొస్తే పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. తాను కాకినాడకు వస్తానంటే రావొద్దని కొందరు మెసేజ్‌లు చేశారని.. మంత్రి చెప్పినా చర్యలు చేపట్టడంలేదంటూ అధికారులపై మండిపడ్డారు. డిప్యూటీ సీఎంగా ఉన్న తనకే అధికారులు సహకరించడం లేదన్నారు.. ఏపీ గంజాయికి అడ్డాగా మారిందంటూ ఫైర్ అయ్యారు.. రూపాయి పెట్టుబడి లేకుండా రేషన్ బియ్యాన్ని తీసుకెళ్లి ఆఫ్రికా దేశాల్లో కిలో 70కి అమ్ముతున్నారని పవన్ మండిపడ్డారు. అక్రమ బియ్యాన్ని తరలిస్తోన్న వారిపై చర్యలు తప్పవన్నారు మంత్రి నాదెండ్ల మనోహర్. మరోవైపు మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ వల్లే కాకినాడ పోర్టుకు చెడ్డపేరు వచ్చిందని ఎమ్మెల్యే వనమాడి కొండబాబు ఆరోపించారు.

# రాష్ట్రవ్యాప్తంగా దీక్షా దివస్ సక్సెస్

(మొదటి తరువాయి)

స్థూపం దగ్గర అంజలి ఘటించారు. ఈ కార్యక్రమాల్లో ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్సీ యాదవరెడ్డి తదితరులు పాల్గొన్నారు. సంగారెడ్డి జిల్లాలో ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ఆధ్వర్యంలో దీక్షా దివస్ నిర్వహిస్తున్నారు. ఆదిలాబాద్ జిల్లాలో జరుగుతున్న దీక్షా దివస్ కార్యక్రమంలో మాజీ మంత్రి జోగు రామన్న, ఎమ్మెల్యే అనిల్ యాదవ్, జిల్లా బీఆర్ఎస్ ఇన్‌చార్జి గంగాధర్ గౌడ్ పాల్గొన్నారు. జోగులాంబ గద్వాల జిల్లాలో మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్ ఆధ్వర్యంలో దీక్షా దివస్ నిర్వహిస్తున్నారు. వరంగల్‌లో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆధ్వర్యంలో దీక్షా దివస్ కార్యక్రమం ఘనంగా జరుగుతోంది. నారాయణపేట జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆఫీస్‌లో దీక్షా దివస్ జరుపుకుంటున్నారు. కార్యక్రమంలో స్థానిక సంస్థల ఎమ్మెల్సీ మంకెన కోటిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి, మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి పాల్గొన్నారు.

# కెసిఆర్ వ్యక్తి కాదు.. ఒక చరిత్ర... చరిత్రను చెరపాలని చూడడం మూర్ఖత్వం అవుతుంది

**-శాసనమండలి మాజీ చైర్మన్ స్వామి గౌడ్...**



**కుత్బుల్లాపూర్ తరంగాలు**
తెలంగాణలో నివసించే ఏ రాష్ట్ర ప్రజలైనా మా వాళ్లే అని ప్రాంతాలకుతీతంగా అందరికీ సంక్షేమ పథకాలు అందించిన ఘనత కెసిఆర్ దే అని ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అన్నారు.గండిమైసమ్మ లోని బిఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో మేడ్చల్ జిల్లా దీక్షా దివాస్ కార్యక్రమానికి భారీగా తరలివచ్చిన ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు.సమైక్య ప్రభుత్వాల పాలనలో అడుగడుగునా వివక్షతకు గురైన ప్రాంతం తెలంగాణ. స్వరాష్ట్ర సాధనతోనే తెలంగాణ దశ, దిశను మార్చేందుకు బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ ఆమరణ నిరాహార దీక్షను ప్రారంభించిన రోజు నవంబర్ 29, 2009 ను స్మరించుకుంటూ నిర్వహించే కార్యక్రమం దీక్షా దివాస్. దీక్షా దివాస్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం గండి మైసమ్మ లోని మేడ్చల్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో అధ్యక్షులు శంబిపూర్ రాజు ఆధ్వర్యంలో నిర్వహించిన దీక్షా దివస్ కార్యక్రమానికి దీక్షా దివస్ కార్యక్రమ ఇంచార్జ్, ముఖ్యఅతిథిగా శాసనమండలి మాజీ చైర్మన్ స్వామి గౌడ్ తో పాటుగా బిఆర్ఎస్ మల్కాజ్గిరి పార్లమెంటు ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి , జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు కెపి.వివేకానంద్ , మల్లారెడ్డి , మాధవరం కృష్ణారావు , మర్రి రాజశేఖర్ రెడ్డి , ఎంబీసీ మాజీ చైర్మన్ నందికంటి శ్రీధర్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దీక్షా దివస్ ప్రారంభ సూచికగా తెలంగాణ తల్లి విగ్రహంతో పాటు అమరవీరుల స్తూపానికి పూలను వేస్తూ అమరవీరుల త్యాగాలను స్మరించుకున్నారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర జాతిపిత అయిన కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు.ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన స్వామి గౌడ్ మాట్లాడుతూ.... 60 ఏళ్ల కాలంలో అన్ని రంగాలలో వివక్షతకు గురైన తెలంగాణ ప్రాంతం స్వరాష్ట్ర సాధన తోనే అభివృద్ధి చెందుతుందని భావించిన తెలంగాణ ఉద్యమ నేత కేసీఆర్ "తెలంగాణ వచ్చుడో... కెసిఆర్ సచ్చుడో" అనే నినాదంతో తెలంగాణలోని అన్ని వర్గాల ప్రజలను ఏకం చేస్తూ ఆమరణ నిరాహార దీక్షను ప్రారంభించిన రోజే ఈ దీక్షా దివస్ అని అన్నారు. గత 60 ఏళ్ల కాలంలో అన్ని రంగాలలో వివక్షకు గురై ధ్వంసమైన తెలంగాణ ప్రాంతాన్ని కేంద్రం మెడలు వంచి రాష్ట్రాన్ని సాధించడమే కాక, కొట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని పదేళ్ల కాలంలోనే దేశ తలసరి ఆదాయాన్ని మించిన ఆదాయంతో అభివృద్ధి చేసిన ఘనత కెసిఆర్ కే దక్కుతుందన్నారు. కెసిఆర్ చేపట్టిన ఆమరణ నిరాహార దీక్షకు భయపడిన నాటి యూపీఏ ప్రభుత్వం డిసెంబర్ 9న తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియ ప్రారంభమైందని తెలియజేస్తూ అప్పటి హోం శాఖ మంత్రి చిదంబరం ద్వారా అర్ధరాత్రి ప్రకటన చేయించారు. ఏది ఏమైనా తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన ఘనత కెసిఆర్ కే దక్కుతుందన్నారు. కానీ నేటి కాంగ్రెస్ పాలకులు మాత్రం తెలంగాణ చరిత్రలో కెసిఆర్ ని తెలంగాణ ప్రజలు మర్చిపోయే విధంగా అభివృద్ధి చేస్తామంటూ మేకపోతు గాంభీర్యాన్ని ప్రదర్శిస్తున్నారు. కెసిఆర్ ఒక వ్యక్తి కాదు ఒక చరిత్ర.... తమ పాలనతో వ్యక్తిని మరిపించవచ్చు కానీ, చరిత్రను మర్చిపోయాలా చేస్తాం అనడం మూర?త్వమే అవుతుందన్నారు.అనంతరం ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ... సమైక్య పాలకుల చేతిలో అడుగున వివక్షకు గురైన తెలంగాణ ప్రాంతం స్వరాష్ట్ర సాధన తోనే అభివృద్ధి సాధ్యమని నమ్మి కేంద్రంతో కొట్లాడి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన గొప్ప నాయకుడు, తెలంగాణ దార్శనికుడు కెసిఆర్ అని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి అభివృద్ధి ధ్యేయంగా, ప్రజా సంక్షేమమే అభివృద్ధి మంత్రంగా రాష్ట్రాన్ని దేశ తలసరి ఆదాయంతో సమానంగా అభివృద్ధి చేసిన ఘనత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ కే దక్కుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఇక్కడ ఉన్న ఆంధ్రప్రదేశ్ ప్రజలు కూడా మా వాళ్లేనంటూ సంక్షేమం, అభివృద్ధిలో కుల,మత, ప్రాంతాలకతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించి మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ ద్వారా తెలంగాణ రాష్ట్రంలోని అన్ని పట్టణాలు, గ్రామాలలో జలసిరులు నింపి సస్యశ్యామలం చేసిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు.అభివృద్ధిలో దేశంలోనే అగ్రపదాన నిలిచిన హైదరాబాద్ నగరాన్ని అండర్ పాసులు, ఫ్లై ఓవర్ లు, మెట్రో విస్తరణతో మరింత అభివృద్ధి చేసిన ఘనత కెసిఆర్ మార్గదర్శకత్వం లోని టిఆర్ఎస్ పార్టీకే దక్కుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 11 నెలలలో వారు చేసిన అభివృద్ధి శూన్యమని, ఇప్పటికిప్పుడు ఎన్నికలు వచ్చిన పార్టీ మారిన పదిమంది ఎమ్మెల్యేలలో ఒక్కరు కూడా గెలిచే పరిస్థితి లేదని, ఎన్నికలు ఎప్పుడైనా బిఆర్ఎస్ పార్టీకే ప్రజలు తమ మద్దతును తెలియజేసేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు.బాధ్యత గల ప్రతిపక్ష పార్టీగా ప్రభుత్వంతో కొట్లాడి ప్రజా సంక్షేమాన్ని ప్రజలకు అందించాల్సిన బాధ్యత బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలతో పాటు కాలనీలలో ప్రజా సమస్యలను ప్రజా ప్రతినిధుల వద్దకు తీసుకువచ్చి ప్రజలకు అండగా నిలవాల్సిన బాధ్యత నాయకులు, కార్యకర్తలపై ఉందన్నారు. కాబట్టి నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తూ ప్రజా సమస్యలను పరిష్కరించి రానున్న జిహెచ్ఎంసి, స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ జెండా మరో మారు రెపరెపలాడే విధంగా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాకు చెందిన జిహెచ్ఎంసి కార్పొరేటర్లు, మేయర్లు, మున్సిపల్ చైర్మన్లు, కౌన్సిలర్లు, డివిజన్ అధ్యక్షులు, పార్టీ అధ్యక్షులు, మాజీ ప్రజా ప్రతినిధులు, అనుబంధ సంఘాల సభ్యులు, మహిళా నాయకురాలు, నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## దీక్ష దివస్ కార్యక్రమంలో గుమ్మడి మధుసూదన రాజు



**కుత్బుల్లాపూర్ తరంగాలు**
స్వరాష్ట్ర తెలంగాణ ఆకాంక్షను నిర్దేశించిన రోజు దీక్ష దివస్ కార్యక్రమాన్ని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద గౌడ్ జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు ఆదేశాల మేరకు సుచిత్ర సర్కిల్ నందు మలిదశ ఉద్యమకారుడు గుమ్మడి మధుసూదన రాజు ఆధ్వర్యంలో కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు, ఆటో యూనియన్ నాయకులు జిందా, బిచ్చ, బాబు, శివ, యాదగిరి,శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మ్యాథ్స్ టెస్టులో ఉత్తమ ప్రతిభ కనబరిచిన మౌనశ్రీ



**జఫర్గడ్ నవంబర్ 29(తరంగాలు):**
మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన మండల స్థాయి మ్యాథ్స్ టెస్ట్ లో మండంలోని తమ్మడపల్లి జీ ఉన్నత పాఠశాల విద్యార్థిని చిలువేరు మౌనశ్రీ ఉత్తమ ప్రతిభ కనబరిచిన ప్రథమ బహుమతిని అందుకుంది.ఈ సంధర్భంగా నిర్వహకులు తమ్మడపల్లి జి పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె. సీతారామయ్య, ఉపాధ్యాయ బృందం విద్యార్థినీ అభినందించారు.

## దీక్ష దివాస్ కార్యక్రమంలో పాల్గొన్న ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్




**ఆలేరు ఆర్సీ, నవంబరు29(తరంగాలు) :**
జనగాం జిల్లా బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో దీక్ష దివాస్ కార్యక్రమంలో పాల్గొన్న జనగాం జిల్లా దీక్ష దివాస్ ప్రోగ్రాం ఇంచార్జి ఆలేరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ , ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, మాజీ మంత్రులు ఎర్రబెల్లి దయాకర్ రావు, తాటికొండ రాజయ్య మరియు జిల్లా నాయకులు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ నవీన్ గౌడ్ కుమారుడు మనోజ్ గౌడ్ పుట్టినరోజు సంధర్బంగా సహృదయ అనాథ వృద్ధ ఆశ్రమంలో బ్రెడ్ పంపిణీ



**ఆలేరు ఆర్సీ, నవంబరు 29(తరంగాలు) :**
యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలం చందేపల్లి గ్రామ వాసి మాజీ ఉప సర్పంచ్ సుదగాని మల్లేష్ గౌడ్ మనవడు సుదగాని మనోజ్ గౌడ్ ( జర్నలిస్ట్ సుదగాని శైలజ - నవీన్ గౌడ్ కుమారుడు ) పుట్టిన రోజు సందర్భంగా రాయగిరిలోని సహృదయ వృద్ధ అనాథ అశ్రమంలో బ్రెడ్ ప్యాకెట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మనోజ్ తండ్రి, వుదయం దినపత్రిక జిల్లా స్టాప్ రిపోర్టర్, తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు సూదగాని నవీన్ గౌడ్ మాట్లాడుతూ మా కుమారుడి పుట్టున రోజు వేడుకలు సహృదయ అనాథ ఆశ్రమంలో చేసుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ప్రతి ఒక్కరూ తమ పుట్టినరోజు వేడుకలు ఆశ్రమంలో జరుపుకోవడం వల్ల అనాథలకు భరోసా కల్పించిన వాళ్లం అవుతమన్నారు. ప్రతి యేటా మా బాబు పుట్టినరోజు సంధర్భంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు కళ్లెం వెంకటేశ్ గౌడ్, సదగాని లావణ్య - రాంబాబు గౌడ్, తెలంగాణ జర్నలిస్ట్ యునియన్ (టిజేయు) జిల్లా కార్యదర్శి గుర్రాల నాగరాజు, ఆశ్రమ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు .

## పభుత్వం ప్రకటించిన బోనస్ ను రైతు సోదరులు సద్వినియోగం చేసుకోవాలి



**కేసముద్రం,నవంబర్ 29, (తరంగాలు)**
కేసముద్రం మండలం అన్నారం గ్రామంలో కేసముద్రం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్ చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మురళి నాయక్ మాట్లాడుతూ శుభ్రపరచిన వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రముకు తీసుకువచ్చి, ప్రభుత్వం ప్రకటించిన క్వింటా వారి ధాన్యం కు 500 రూపాయలు బోనస్ పొందాలన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వం, రైతులను ఆర్థికంగా బలోపేతం చేయడానికి తీసుకుంటుందని అన్నారు.సింగిల్విండో వైస్ చైర్మన్ అంబటి మహేందర్ రెడ్డి అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గంటా సంజీవరెడ్డి,ధనసరి సింగిల్ విండోవైస్ చైర్మన్ అల్లం నాగేశ్వరరావు,తహసిల్దార్ ఎర్రయ్య,ఎంపీడీవో క్రాంతి,ఏవో వెంకన్న,సీఈఓ వెంకటాచలం,బండారు వెంకన్న,దస్రునాయక్,కదిరే సురేందర్,బండారు దయాకర్, పృధ్వి,వాసు, మార్కెట్ డైరెక్టర్లు యాదగిరి మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## తోపుగాని చెరువు అలుగు వద్ద పూజలు చేసిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



**ఆలేరు ఆర్సీ, నవంబరు 29 (తరంగాలు) :**
యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణంలో శుక్రవారం రోజు మంచినీటి సమస్య త్రాగునీటి సమస్య తీర్చే గుండ్లపల్లి తోపుగాని చెరువు అలుగు వద్ద పూజలు చేసిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మరియు యాదగిరిగుట్ట మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యుడు, పార్టీ పట్టణ అధ్యక్షుడు,మరియు పార్టీ వివిధ శాఖల నాయకులు పాల్గొన్నారు.

## సైబర్ మోసాల పట్ల అవగాహన సదస్సు



**జఫర్గడ్ నవంబర్ 29 (తరంగాలు):**
గ్రామీణ ప్రాంతాల్లో విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు సైబర్ మోసాల పట్ల అవగాహన కల్పించాలని జఫర్గఢ్ ఏఎస్ఐ రాజమౌళి అన్నారు. మండలం లోని హిమ్మత్ నగర్ ఉన్నత పాఠశాలలో ఈరోజు 29 నవంబర్ శుక్రవారం సైబర్ మోసాల పట్ల అవగాహన కార్యక్రమం పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు మంగు జయప్రకాశ్ అధ్యక్షతన జరిగింది.ముఖ్య అతిథిగా విచ్చేసిన రాజమౌళి మాట్లాడుతూ దేశంలో ఇప్పటికి ప్రజలు సైబర్ మోసాలకు గురవుతున్నరని దాని వలన 800కోట్ల రూపాయలు నష్టపోయారన్నారు. సైబర్ నేరాలకు పాల్పడిన వారిపై కేసులు నమోదు చేసేందుకు నియమించబడిన పోలీసు కానిస్టేబుల్ గణేష్ మాట్లాడుతూ దేశంలో రాష్ట్రంలో ఈ సైబర్ మోసాలు ఎక్కువ అయ్యాయని మన జఫర్ గఢ్ మండలం లోనే 30మంది వరకు సైబర్ మోసాలకు గురయ్యారన్నారు. ఆన్ లైన్ బెట్టింగ్,గేమింగ్,లోన్ యాపులు మన స్మార్ట్ ఫోన్లలో డౌన్ లోడ్ చేసుకోవద్దని.. డిజిటల్ అరెస్టులు బ్యాంక్ సిబ్బంది నేరుగా మనకు ఫోన్ చేయడం కస్టమర్ కేర్ వాళ్ళు మనకు ఫోన్ కాల్ చేయడం వంటివి ఉండవన్నారు.హెచ్ఎమ్ జయప్రకాశ్ మాట్లాడుతూ సోషల్ మీడియాలో మన పేరు మీద ఉన్న అకౌంట్లతో మన మిత్రులను డబ్బులు అడుగుతూ హ్యాకర్లు సైబర్ మోసాలకు పాల్పడుతున్నరని, అమెజాన్, ఫ్లిప్కార్ట్ వంటి వాటిలో మనం ఆర్డర్ పెట్టినవి కాకుండా అసాంఘిక వస్తువులు వచ్చినట్టుగా సైబర్ నేరగాళ్లు కాల్ చేసి మోసం చేస్తారని.. వీటి పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని తల్లిదండ్రులలో చైతన్యం తేవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పసునూరి కవిత,కడారి వసంత,గాదె వెంకటస్వామి,వెంగల జితేందర్,దామెర ఉపేందర్, మోదుగ వనజాత,పొరిక మంజుల,భూక్యా వంశీకృష్ణ, ప్రశాంత, విద్యార్థులు,పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు



**జఫర్గడ్ నవంబర్29(తరంగాలు):**
మండల కేంద్రంలో జఫర్గడ్ గ్రామానికి చెందిన చేర్ల ఆగమ్మ అనారోగ్య సమస్యతో మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించి పార్థివ దేహనికి పూల మాల వేసి నివాళులు అర్పించిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంచాల ఎల్లయ్య .వారితో పాటుగా అందుబాటులో ఉన్న ప్రజాప్రతినిధులు గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# భువనగిరిలో బిఆర్ఎస్ దీక్షా దివాస్




**ఆలేరు ఆర్సీ, నవంబరు 29(తరంగాలు) :**
యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలో బిఆర్ఎస్ పార్టీ శుక్రవారం రోజు దీక్షా దివస్ సందర్భంగా మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే మాజీ ప్రభుత్వ విప్ గోంగిడి సునీత మహేందర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి పోచారం శ్రీనివాస్ రెడ్డి, మాజీ డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి , మాజీ ఎమ్మెల్యేలు పైళ్ళ శేఖర్ రెడ్డి, కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, యాదాద్రి భువనగిరి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి, మరియు కల్లూరి రామచంద్రా రెడ్డి, చింతల వెంకటేశ్వర రెడ్డి, జిల్లా నాయకులు, మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మందమర్రి లో రోడ్డు వెడల్పు నిర్మాణ పనులు



**చెన్నూర్, నవంబర్ 29. (తరంగాలు):**
మంచిర్యాల జిల్లా మందమర్రి పాత బస్టాండ్ చౌరస్తా నుండి రామన్ కాలనీ రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జి వరకు రోడ్డు వెడల్పు నిర్మాణ పనులను అధికారులు చేపట్టారు. ప్రస్తుతం ఉన్న రోడ్డుకు ఇరువైపుల 50 ఫిట్ల వెడల్పుతో నూతన రోడ్డు నిర్మాణం చేసేందుకు అధికారులు పనులను చేపడుతున్నారు. రోడ్డు వెడల్పు లో భాగంగా కొంత మంది వ్యాపార సముదాయాల ముందు ఉన్న షెడ్లు,గోడలను వ్యాపారస్తులు స్వచ్ఛందంగా తొలగించారు. ఈక్రమంలో కొందరు కాంగ్రెస్ పార్టీ కి చెందిన సీనియర్ నాయకులు చెన్నూరు ఎమ్మెల్యే రోడ్డు నిర్మాణ పనులను నిలిపి వేయాలని చెప్పారని కాంట్రాక్టర్ ను మున్సిపల్ అధికారులను బెదిరిస్తూ. మభ్యపెట్టడం తో పనులు నిలిపివేసినారు. అధికారులు రోడ్ వెడల్పు పనులు నిలిపివేయడం తో వ్యాపార సముదాయాల ముందు తీసిన గుంతలు ప్రమాదకరంగా ఉన్నాయని వ్యాపారస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మందమర్రి లో జరుగుతున్న రోడ్ వెడల్పు పనులపై చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి. దృష్టి సాధించి సత్వరమే పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు వ్యాపారస్తులు కోరుతున్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన తహసిల్దార్ నాగరాజు



**నర్సింహుల పేట నవంబర్ 29,తరంగాలు**
నర్సింహులపేట మండలంలోని మంగిమడుగు, నర్సింహులపేట లో శుక్రవారం తహసిల్దార్ నాగరాజు ధాన్యం కేంద్రాలను పరిశీలించడం జరిగింది . 17 శాతం తేమ ఉంటే జాప్యం లేకుండా కొనుగోలు చేయాలని సూచించారు. తేమ శాతాన్ని పరిశీలించి సిబ్బంది కి తగు ఆదేశాలు జారీ చేశారు.ప్రభుత్వం సన్నరకం ధన్యానికి 500 రూపాయలు బోనస్ ఇస్తున్నట్లు తెలిపారు. సన్న, దొడ్డ రకం కేంద్రాలు విడివిడి గా ఉండాలని, కలువకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత సెంటర్ ఇంచార్జ్ లు. రైతులు,పాల్గొన్నారు.

# నిడిగొండ గ్రామ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే ని కలిసిన గ్రామస్తులు

గ్రామాన్ని సందర్శిస్తానన్న ఎమ్మెల్యే కడియం...



**రఘునాథపల్లి,నవంబర్, 29 (తరంగాలు)**
రఘునాథపల్లి మండలం నిడిగొండ గ్రామ అభివృద్ధి కోసం శుక్రవారం హనుమకొండలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి స్వగృహంలో మర్యాద పూర్వకంగా కలిసి గ్రామ అభివృద్ధి కోసం చర్చించిన నిడిగొండ సొసైటీ చైర్మన్ గంగిడి నరసింహారెడ్డి .ఈ సందర్భంగా నరసింహారెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే మా విన్నపాన్ని వెంటనే స్పందించి ఎమ్మెల్యే గ్రామానికి తప్పక వస్తానని హామీ ఇచ్చారు. గ్రామ అభివృద్ధి కోసం ఎమ్మెల్యేని కలవడం జరిగిందని గ్రామ అభివృద్ధి గురించి సానుకూలంగా స్పందించారని తెలిపారు.ఈ కార్యక్రమం లో నిడిగొండ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

# యాదగిరిగుట్ట గిరి ప్రదక్షిణలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య







**ఆలేరు ఆర్సీ,నవంబరు 29(తరంగాలు) :**
భక్తుల కొంగుబంగారం తెలంగాణ రాష్ట్ర ప్రముఖ పుణ్యక్షేత్రం యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయ గిరిప్రదక్షిణలో శుక్రవారం రోజు ఉదయం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పాల్గొన్నారు. యాదగిరిగుట్ట పట్టణంలోని వైకుంఠ ద్వారం నుంచి ప్రారంభమైన గిరి ప్రదక్షణ కొండ చుట్టూ రెండున్నర కిలోమీటర్లు సాగింది. అంతకుముందు దీపాలను వెలిగించి కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు, వైకుంఠ ద్వారం వద్ద నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ అలరించాయి, యాదగిరిశుడి జన్మ నక్షత్రమైన స్వాతీ నక్షత్రం సందర్భంగా చేపట్టిన ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో,ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్,యాదగిరిగుట్ట మున్సిపల్ చైర్మన్ కౌన్సిలర్లు, తెలంగాణ రాష్ట్రం నుండి ఆలేరు నియోజకవర్గం నుండి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# యంగ్ ఇండియాఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్ స్థల పరిశీలన చేసిన ఎమ్మెల్యేకడియం,కలెక్టర్ రిజ్వాన్ పాషా




**జఫర్గడ్ నవంబర్ 29(తరంగాలు):**
మండలంలోని కొనాయిచలంలో నిర్మించనున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్, స్టేషన్ ఘనపూర్ మండల కేంద్రంలో నిర్మించనున్న ఇంటిగ్రేటెడ్ డివిజనల్ ఆఫీస్ కాంప్లెక్స్, ఇంటిగ్రేటెడ్ వెజ్,నాన్ వెజ్ మార్కెట్ నిర్మాణ స్థలాలను జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ కలిసి ఎమ్మెల్యే కడియం శ్రీహరి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. అనంతరం ఎంపీడివో కార్యాలయంలో అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్ జఫర్ గడ్ మండలం కొనాయిచలం గ్రామ రెవెన్యూ పరిధిలోని 21ఎకరాల స్థలంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్ ను నిర్మించనున్నట్లు తెలిపారు. అత్యాధునిక వసతులతో, కార్పొరేట్ స్థాయి హంగులతో ఏర్పాటు కాబోతుందని అన్నారు. 200కోట్ల రూపాయలతో ఈ ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్ నిర్మించనున్నట్లు వివరించారు. స్థలానికి సంబందించి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని, డిజైన్, ల్యాండ్ లేవలింగ్ వంటి అంశాలను దృష్టిలో పెట్టుకొని వీలైనంత తొందరలో టెండర్ ప్రక్రియ పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఇంటిగ్రేటెడ్ డివిజనల్ ఆఫీస్ నిర్మాణానికి 26కోట్ల రూపాయలతో పరిపాలన అనుమతులు వచ్చాయని అన్నారు. పాత భవనాల కూల్చివేత, ల్యాండ్ లేవల్, అంతర్గత సిసి రోడ్లు, డ్రైనేజీ వంటి వాటిని కలుపుకొని ఎస్టిమేషన్ చేయాలని అన్నారు. డిసెంబర్ మొదటి వారంలోగా టెండర్ ప్రక్రియ పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. నియోజకవర్గ కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల మంజూరు అయిందని, వచ్చే విద్యా సంవత్సరం నుండే ప్రారంభించాలని తెలిపారు. డిగ్రీ కళాశాల నిర్మాణానికి స్థలాన్ని గుర్తించాలని, అలాగే కళాశాల ఏర్పాటుకు తాత్కాలిక భవనాన్ని సైతం గుర్తించాలని అన్నారు. ఫ్లైఓవర్ కుడి పక్కన ఉన్న స్థలంలో ఇంటిగ్రేటెడ్ వెజ్ అండ్ నాన్ వెజ్ మార్కెట్ నిర్మాణానికి, ఎడమ పక్కన వెటర్నరీ అస్పత్రి నిర్మాణానికి సాధ్యసాద్యలను పరిశీలించాలని సంబంధిత అధికారులును ఆదేశించారు. 132/33 KV సబ్ స్టేషన్ లో విద్యుత్ శాఖ డీఈ ఆఫీస్ నిర్మాణం తో పాటు 3సబ్ స్టేషన్ల నిర్మాణానికి సంబందించి టెండర్ ప్రక్రియ పూర్తి చేయాలని అన్నారు. విటన్నింటిని డిసెంబర్ చివరి వారం లేదా జనవరి మొదటి వారంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేయనున్నట్లు వెల్లడించారు. కావున ఆలోపే డిజైన్, ఎస్టిమేషన్, టెండర్లు పూర్తి కావాలని స్పష్టం చేశారు. స్టేషన్ ఘనపూర్ రిజర్వాయర్ నుండి నవాబ్ పేట రిజర్వాయర్ మెయిన్ కెనాల్ మారమ్మత్తులు, సిసి లైనింగ్ చేయడానికి ఈ నెల 27వ తేదీన 148.76కోట్లు మంజూరు చేస్తూ ప్రభుత్వం జీవో జారీ చేసిందని ఆనందం వ్యక్తం చేశారు. ఈ మెయిన్ కెనాల్ ద్వారా లింగాల ఘనపూర్, రఘునాథపల్లి, స్టేషన్ ఘనపూర్, జఫర్గడ్ మండలాలకు రెండు పంటలకు సాగు నీరు అందించవచ్చని తెలిపారు. 10ఏళ్ళు అధికారంలో ఉన్న కొంత మంది వ్యక్తులు అధికారులను నిందించే ప్రయత్నం చేస్తున్నారని, కలెక్టర్ స్థాయి అధికారులను నిందించడం దుర్మార్గమని అన్నారు. రాష్ట్రంలోనే అత్యధిక వరి ధాన్యం దిగుబడి, ధాన్యం కొనుగోలు జనగామ జిల్లాలో జరిగిందని, కొనుగోలు జరిగిన 3రోజుల్లోగా రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేయడం, బోనస్ అందించడం కలెక్టర్, అడిషనల్ కలెక్టర్ పనితీరుకు నిదర్శనమని అభినందించారు. ముఖ్యమంత్రి ప్రత్యేక చొరవతోనే అభివృద్ధి పనులకు త్వరితగతిన అనుమతులు వచ్చాయని సీఎం రేవంత్ రెడ్డి గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు నియోజకవర్గ ప్రజలు, అధికారుల సహకారం ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్, ఆర్డివో, డీపీవో, ఆర్అండ్ బీ ఎస్ఈ, ఎన్పీడిసిఎల్ డీఈ, పంచాయతీ రాజ్ ఈఈ, డీఈలు, ఏఈలు, ఇతర అధికారులు, నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గందం ఉరేగింపులో పాల్గొన్న ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద

**-యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలో ఉర్సు ఉత్సవాలు సందర్భంగా గందం ఉరేంగిపులో పాల్గొన్న ఆలేరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్యగౌడ్.**

**-6గ్యారంటీలు అమలు చేయనందుకు కాంగ్రెస్ ప్రభుత్వం పైన డిసెంబర్ 1 నుండి 5వ తారీఖు వరకు బిజెపి నిరసన ర్యాలీలు**



**ఆలేరు ఆర్సీ, నవంబరు 29(తరంగాలు) :**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల పార్టీ అధ్యక్షులు గజరాజు కాశీనాథ్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సమావేశంలో కాశీనాథ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఆరు గ్యారెంటీలు 420 హామీలు ఇచ్చి వాటి నెరవేర్చకుండా విజయోత్సవాలు చేయడం సిగ్గుచేటు.డిసెంబర్ 01వ తేదీ నుండి 5వ తేదీ వరకు కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యాలను ఎండ కడుతూ బైక్ ర్యాలీలో నిరసన కార్యక్రమాలు మండలంలోని అన్ని గ్రామాలలో కార్యక్రమాలు నిర్వహించాలని కార్యకర్తలు పిలుపునిచ్చారు .ఈ కార్యక్రమంలో జిల్లా స్పోక్ పర్సన్ బొబ్బిలి ఇంద్ర రెడ్డి, కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి బండారు సత్యనారాయణ, మండల ఉపాధ్యక్షులు ఎరుకల వాసుదేవ్, బీజేవైఎం మండల పార్టీ అధ్యక్షులు పైల ప్రశాంత్, ఎస్సీ మోర్చా మండల పార్టీ అధ్యక్షులు మేడిసాగర్, బీజేవైఎం జనరల్ సెక్రెటరీ లోడి మహేష్, ఎస్సీ మోర్చా జనరల్ సెక్రెటరీ గజ్జెల్లి మధు, బీజేవైఎం ఉపాధ్యక్షులు ఆకుల రవీందర్, బీజేవైఎం అధికార ప్రతినిధి సూర్య, గ్రామ శాఖ అధ్యక్షులు లోడి వెంకటయ్య, భూతు అధ్యక్షులు పొడుగు వెంకటేశం, సోషల్ మీడియా అనిల్, ఆకుల సత్తయ్య, సత్యనారాయణ చారి, ఎలిమినేటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

తరంగాలు
Tharangalu Daily News Paper
RNI . TELTEL / 2022 / 83463




# ఎన్నికలలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

-బిజెపి స్టేట్ కౌన్సిల్ నెంబర్ రచ్చ శ్రీనివాస్



**ఆలేరు ఆర్సీ, నవంబరు 29(తరంగాలు) :** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ గ్రామ గ్రామాన బిజెపి పార్టీ ఆధ్వర్యంలో తలపెట్టనున్న బైక్ ర్యాలీ సన్నాహక సమావేశం మండల పార్టీ అధ్యక్షుడు పూజారి కుమారస్వామి గౌడ్ అధ్యక్షతన శుక్రవారం ఆలేరు సాయిబాబా గుడి సమీపంలోని బీజేపీ పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ స్టేట్ కౌన్సిల్ సభ్యులు రచ్చ శ్రీనివాస్ హాజరై మాట్లాడుతూ గత పది సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో పరిస్థితి పెనం నుంచి పొయ్యిలో పడ్డట్లుగా మారింది. కాంగ్రెస్ పార్టీ గతంలో మోసపూరిత, అలవికాని హామీలతో ప్రజలను మభ్యపెట్టి ప్రభుత్వంలోకి వచ్చింది.కాంగ్రెస్ మేనిఫెస్టోలోని 6 గ్యారంటీలను 100 రోజుల్లో అమలు చేస్తామని ప్రకటించింది. మహాలక్ష్మి కింద మహిళలకు రూ. 2500 జాడలేదు, రైతు భరోసా కింద రూ. 15 వేలు దేవుడెరుగు, ఉన్న రూ. 10 వేల రైతుబంధు ఊసేలేదు, ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి నిధులు తప్పితే,కౌలు రైతులకు రూ. 15 వేలు, రైతు కూలీలకు రూ. 12 వేలు దిక్కులేదు. రూ. 2 లక్షల చొప్పున రుణమాఫీ అన్నరు రాష్ట్రంలో ఇంకా 30 శాతం మేర కూడా రుణమాఫీ పూర్తికాలేదు. చేయూత కింద వృద్ధులు, వితంతువులకు రూ. 4 వేల చొప్పున పెన్షన్ అమలు కాలేదనీ రచ్చ శ్రీనివాస్ అన్నారు. తెలంగాణ రాష్ట్రానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఐరన్ లెగ్ లా మారింది. కాంగ్రెస్ పార్టీ ఉచిత పథకాలను ప్రజలు తిరస్కరించారు. తెలంగాణలో వచ్చేది బిజెపి ప్రభుత్వమే. బిజెపి ప్రజలకు చెప్పిందే చేస్తుంది. చేసేదే చెప్తుందని నిరూపితమైంది అని శ్రీనివాస్ అన్నారు. భారతీయ జనతా పార్టీతోనే తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుంది. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు భోగ శ్రీనివాస్, ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కామిటికారి కృష్ణ, మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు అర్చన, నాయకులు సందీప్, శ్రీకాంత్, కిషోర్, అమరేందర్, నరసింహ, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# సొంత గడ్డకు సేవ చేసే భాగ్యం అదృష్టం





**రఘునాథపల్లి,నవంబర్,29(తరంగాలు)** నిరుపేద తల్లిదండ్రులు ఆశయాలు నెరవేర్చడమే లక్ష్యంగా ఉన్నత చదువులు చదివి ఐఏఎస్ గా ఎన్నికైన కొయ్యడ ప్రణయ్ కుమార్ తన పుట్టిన తెలంగాణ ప్రాంతానికి సేవలు అందించేందుకు ప్రభుత్వం తనను నియమించినందుకు సంతోషంగా ఉందని ఐఏఎస్ అధికారి ప్రణయ్ కుమార్ అన్నారు. తన తల్లిదండ్రులైన కొయ్యడ ప్రభాకర్ లక్ష్మీ ఆశయ సాధనకై తాను ఎంతో కష్టపడి ఉన్నత చదువు చదివి దేశవ్యాప్తంగా పోటీ పరీక్షలో తాను 554 స్థానంలో వచ్చి ఐఏఎస్ సాధించి శిక్షణ పూర్తి చేసి నేడు సొంత తెలంగాణ క్యాడార్ కు రావడం చాలా సంతోషంగా ఉందని ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉంటూ సేవలందిస్తానని ఆయన వివరించారు.సొంత రాష్ట్రానికి రావడం పట్ల గ్రామ ప్రజలుహర్షం వ్యక్తం చేసి బాణాసంచా పేల్చి మిఠాయిలు పంచుకొని సంబరాలు జరుపుకున్నారు.

# నిబంధనలు పాటించని అధికారులపై కఠిన చర్యలు

మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ హెచ్చరిక





**కేసముద్రం, నవంబర్ 29, (తరంగాలు)** అధికారులు విద్యార్థులకు అందించే ఆహార విషయంలో అలసత్వం ప్రదర్శిస్తే కఠిన చర్యలు తప్పవని మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ మురళి నాయక్ హెచ్చరించారు. కేసముద్రం మండలం కల్వల గ్రామంలోని టి.స్ మోడల్ స్కూల్ మరియు జూనియర్ కాలేజీ లో ఆకస్మిక తనిఖీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాఠశాల ఆవరణంలోని వసతులను పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడుతూ పలు సమస్యలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం విద్యార్థులకు ఎలాంటి లోటు లేకుండా చూసుకోవాలని ఫుడ్ పాయిజనింగ్ జరగకుండా జాగ్రత్తలు పాటించాలని, విద్యార్థులకు ఏమైనా భోజనం,పాఠశాల ప్రాంగణమంత పరిశుభ్రంగా ఉంచుకోవాలని,ఏమైనా సమస్యలు వస్తే కఠిన చర్యలు తీసుకోబడతాయని అధికారులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కేసముద్రం మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి, పిసిసి సభ్యులు దస్రు నాయక్,డిసిసి ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి, మండల అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు,బండారు వెంకన్న,బండారు దయాకర్, చింతకుంట్ల యాదగిరి,గండి శ్రీనివాస్ మరియు కళాశాల ప్రిన్సిపాల్ నవీన్ మరియు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# సీపీఐ పార్టీ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ కి ఘన నివాళి

మాజీ మంత్రి పువ్వాడ



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :** గురువారం గుండెపోటుతో మరణించిన పోటు ప్రసాద్ మృతదేహాన్ని మమత మార్చురీ లో వుంచారు. మాజీమంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పోటు ప్రసాద్ మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులు అర్పించారు.పోటు ప్రసాద్ ఆత్మకు శాంతి చేకూరాలని దేవుణ్ణి ప్రార్ధించారు.వారి మరణం తీరని లోటని వారితో ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు హేమంత్ రావు,నగర కార్యదర్శి జానిమియా,జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్,జిల్లా మహిళ నాయకురాలు పోటు కళావతి తదితరులు పాల్గొన్నారు.

# ఆకస్మిక తనిఖీ





**జఫర్గడ్ నవంబర్29(తరంగాలు** మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ వసతి గృహం కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలను మండల ప్రత్యేక అధికారి ఆకస్మికంగా తనకి చేశారు.ఈ సందర్భంగా పాఠశాలలోవంటగది కూరగాయలు ఆహారాన్ని పరిశీలించారు. విద్యార్థులకుమెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు.మధ్యాహ్న భోజనం విషయంలో విద్యార్థులు అస్వస్థకుగురి అవుతున్న ఘటనలు రాష్ట్రంలో మొత్తం అవుతున్న నేపథ్యంలో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఆయన సందర్శించారు. అలాగే విద్యార్థులతో కలిసి భోజనాన్ని కూడా తిన్నారు . విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని మాత్రమే అందించారు లేదంటే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో శంకరయ్య ఎంపీడీవో సుమన్ వరలక్ష్మి ఆర్ ఐ అనిల్ బాబు గ్రామ కార్యదర్శి రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

తరంగాలు జాతీయ దిన పత్రిక RNI . TELTEL / 2022 / 83463 Tharangalu Daily News Paper

## తెలంగాణ రాష్ట్ర ఐకెపి వివో ఏ ల జేఏసీ అధ్యక్షురాలుగా మినుముల పద్మావతి



**రఘునాథపల్లి, నవంబర్,29 (తరంగాలు)**
తెలంగాణ రాష్ట్ర ఐకెపి వివోఏ ల జెయింట్ యాక్షన్ కమిటీ జేఏసీ నూతన కమిటీ అధ్యక్షురాలుగా రఘునాథపల్లి మండలానికి చెందిన మినుముల పద్మావతిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. యాదాద్రి జిల్లా భువనగిరి కేంద్రంలో తెలంగాణ వ్యాప్తంగా ఉన్న అన్ని జిల్లా అధ్యక్షురాలు అన్ని యూనియన్లు ఒకతాటిపై వచ్చి జెసిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.గతంలో వివిధ యూనియన్లు ఉండేవి ప్రస్తుతం అన్ని యూనియన్లు ఒకతాటిపై వచ్చి జె ఏ సి నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షురాలుగా ఎన్నికైన మినుముల పద్మావతి మాట్లాడుతూ తెలంగాణ వ్యాప్తంగా ఉన్న ఐకెపి వివో ఏ ల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పాటుపడుతూ నిత్యం అందుబాటులో ఉంటూ సమిష్టిగా కృషి చేస్తూ జేఏసీ ఆధ్వర్యంలో మరిన్ని కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆమె తెలిపారు. తన నియమానికి సహకరించిన వివిధ జిల్లాల అధ్యక్షులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు...

## 31 డివిజన్ లో పర్యటించిన ఎమ్మెల్యే నాయిని,స్థానిక కార్పొరేటర్ మామిండ్ల రాజు



**హన్మకొండ ప్రతినిధి నవంబర్ 29 (తరంగాలు)**
31 డివిజన్ హంటర్ రోడ్ లోని వాసవి కాలనీ గాయత్రి కాలనీ లో పర్యటించిన పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి,స్థానిక కార్పొరేటర్ మామిండ్ల రాజు. ఈ నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ...గత పాలకుల నిర్లక్ష్యం వల్లే అభివృద్ధి చెంద లేకపోయినా కాలనీలు అన్ని అభివృద్ధి చెందేలా చూస్తానని సిసి రోడ్డు డ్రైనేజీలు డివిజన్ల అభివృద్ధి లక్ష్యంగా తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వ చర్యలు చేపడుతుందని మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సలహాలు సూచనలతో నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా నా వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని మాతోపాటు కాలనీ వాసులందరూ ముందుకు రావాలని మీరు సహకరిస్తే అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తానని అన్నారు ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు ఎమ్మెల్యే,కార్పొరేటర్ లను సన్మానించి వారి అభిమానాన్ని చాటుకున్నారు ఈ కార్యక్రమంలో 31 డివిజన్,హంటర్ రోడ్డు కాలనీవాసులు,కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## సమగ్ర శిక్ష ఉద్యోగులను వెంటనే రెగ్యులర్ చేయాలి



**కేసముద్రం, నవంబర్ 29, (తరంగాలు)**
తెలంగాణ పాఠశాల విద్యాశాఖలో పనిచేస్తున్న సమగ్ర శిక్షా ఉద్యోగులను వెంటనే రెగ్యులర్ చేయాలని ఉద్యోగులు నిరసన వ్యక్తం చేశారు. సుప్రీం కోర్ట్ తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం అందించాలని,తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల హామీలు నెరవేర్చాలని కేసముద్రం మండల విద్యావనరుల కేంద్రంలో తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగులు బోధన విరామ సమయంలో నల్ల రిబ్బన్ ధరించి నిరసన వ్యక్తం చేశారు.లేని పక్షంలో సమ్మెకు వెళ్లి హక్కులను సాధించుకుంటామని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ సమగ్ర శిక్షా ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు షేక్ ఖాదర్,తెలంగాణ మెసెంజర్ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బానోతు బిక్షపతి,సిఆర్పిలు ఇస్సంపల్లి ఉదయ్,చీర మురళి,నేరెళ్ల పద్మ,బండారు స్వాతి,ఐ.ఇ.ఆర్పిలు వరయోగుల వెంకటరమణ,పత్తిపాక ఉపేందర్ పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఎమ్మెల్యే నాగరాజు పరామర్శ



**వరంగల్,29నవంబర్,(తరంగాలు ):**
ఇటీవలే అనారోగ్యం కారణంగా మృతి చెందిన మృతురాలి కుటుంబాన్ని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పరామర్శించారు.గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 55వ డివిజన్ భీమారం గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన ఆకుల రాంబాయి 5వ రోజు కార్యక్రమంలో ఎమ్మెల్యే నాగరాజు పాల్గొని మృతురాలి చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు.ఈ కార్యక్రమంలో డివిజన్ సీనియర్ నాయకులు గడ్డం శివరాం ప్రసాద్,ఆకుల కుమార్,ఎర్రగట్టు గుట్ట దేవస్థానం డైరెక్టర్లు చల్లా సుమంత్ యాదవ్,సాయి చరణ్,జిల్లా కాంగ్రెస్ నాయకులు కర్ర హరీష్ రెడ్డి, డివిజన్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన ఆహారాన్ని విద్యార్థులకు అందించాలి





**-స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా.పి.శ్రీజ**
**-తేమ శాతం రాగానే ధాన్యం కొనుగోలు చేయాలి**
**-ఇందిరా మహిళా శక్తి యూనిట్ లు లాభ సాటిగా నడిచేలా చర్యలు**
**-కామేపల్లి మండలంలో విస్తృతంగా పర్యటించిన అదనపు కలెక్టర్**

**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :**
ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు మధ్యాహ్న భోజనం క్రింద నాణ్యమైన ఆహారం అందించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ అన్నారు.శుక్రవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్,కామేపల్లి మండలంలో విస్తృతంగా పర్యటించారు.కామేపల్లి మండలంలోని ముచ్చెర్ల, కొత్తలింగాల గ్రామాల్లో ఇందిరా మహిళా శక్తి క్రింద ఏర్పాటు చేసిన నూడుల్స్ తయారీ,పౌల్ట్రీ,పండ్లకు సంబంధించిన మొదలగు యూనిట్లు,సింగరేణి గ్రామ పంచాయతీలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంను, జడ్పీ హెచ్ఎస్ స్కూల్ ను అదనపు కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మాట్లాడుతూ....ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం క్రింద గ్రామాలలో ఏర్పాటు చేసిన వ్యాపార యూనిట్లు లాభసాటిగా నడిచే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.మహిళలు తయారు చేసే నూడుల్స్, పౌల్ట్రీ మొదలగు అంశాలకు మంచి మార్కెట్ ఉండే విధంగా చూడాలని అన్నారు.సింగరేణి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణం,స్టోర్ రూమ్ లను తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ పిల్లలతో కలిసి మధ్యాహ్న భోజనం స్వీకరించారు.విద్యార్థులకు అందించే ఆహారంలో నాణ్యమైన పదార్థాలు మాత్రమే వాడాలని అధికారులను ఆదేశించారు. మధ్యాహ్న భోజనం క్రింద పిల్లలకు అందించే ఆహారం నాణ్యతతో ఉండాలని,పాఠశాలకు సరుకులు వచ్చే సమయంలో నాణ్యతను పరిశీలించి స్వీకరించాలని అదనపు కలెక్టర్ అధికారులకు తెలిపారు.పిల్లలకు అందించే ఆహారం పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎటువంటి పొరపాట్లు జరగడానికి వీలు లేదనీ స్పష్టం చేశారు.కొనుగోలు కేంద్రాలకు వచ్చే ధాన్యం నాణ్యతను నిరంతరం పరిశీలించాలని, ధాన్యం తేమ శాతం రాగానే వెంటనే కొనుగోలు చేసి, సెంటర్ కు కేటాయించిన రైస్ మిల్లులకు త్వరితగతిన తరలించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వంద శాతం కొనుగోలు చేసిన ధాన్యం వివరాల ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేయాలని, రైస్ మిల్లుల వద్ద ఎటువంటి కోతలు లేకుండా చూడాలని అన్నారు.ఈ పర్యటనలో సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# తేమ శాతం రాగానే ధాన్యం కొనుగోలు చేయాలి

**-అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస్ రెడ్డి**
**-పొరుగు రాష్ట్రం ధాన్యం మన రాష్ట్రంలోకి రాకుండా చెక్ పోస్ట్ వద్ద కట్టుదిట్టంగా విధుల నిర్వహణ**
**-మధిరలో విస్తృతంగా పర్యటించిన అదనపు కలెక్టర్**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :**
ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యం తేమ శాతం రాగానే కొనుగోలు చేసి తరలించాలని అదనపు కలెక్టర్ పి.శ్రీనివాసరెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి మధిర ప్రాంత పరిధిలో విస్తృతంగా పర్యటించారు.మధిరలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రం,సీసీఐ ద్వారా దెందుకూరు లో ఏర్పాటు చేసిన పత్తి కొనుగోలు కేంద్రం, మధిర మండలం సరిహద్దులో ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ ,ఎర్రుపాలెం తహసిల్దార్ కార్యాలయాన్ని అదనపు కలెక్టర్ తనిఖీ చేశారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ....కొనుగోలు కేంద్రాలకు వచ్చే ధాన్యం నాణ్యత ప్రమాణాలను పరిశీలించి, తేమ శాతం రాగానే కాంటా వేసి కొనుగోలు చేయాలని అన్నారు. నాణ్యమైన ధాన్యం కొనుగోలు వేగవంతంగా జరిగేలా చూడాలని అధికారులను ఆదేశించారు. రానున్న మూడు వారాలలో ధాన్యం ఎక్కువ పరిమాణంలో రానున్నట్లు వ్యవసాయ శాఖ నుంచి సమాచారం అందుతుందని,కొనుగోలు కేంద్రాల వద్ద అధికారులు అప్రమత్తంగా ఉంటూ ధాన్యం కొనుగోలు సకాలంలో పూర్తి అయ్యే విధంగా చూడాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు.రైతులు జిన్నింగ్ మిల్ వద్ద ఎదురుచూసే అవకాశం రానివ్వకుండా సాయంత్రం 6 గంటల లోపు వచ్చిన నాణ్యమైన పత్తిని ఆ రోజే కొనుగోలు చేయాలని పత్తి రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని,రైతులందరూ పత్తి తేమ శాతం 8 నుంచి 12 లోపు ఉండే విధంగా చూసుకుని కొనుగోలు కేంద్రాలకు తీసుకొని రావాలని అదనపు కలెక్టర్ కోరారు.మన పొరుగు రాష్ట్రాలలో సన్న రకం ధాన్యానికి బోనస్ లేనందున మన రాష్ట్రంలో వచ్చి అమ్మే ప్రయత్నం చేస్తారని, రాష్ట్రంలోకి ఇతర రాష్ట్రాల నుంచి ధాన్యం రాకుండా చెక్ పోస్ట్ వద్ద అప్రమత్తంగా ఉండాలని అదనపు కలెక్టర్ తెలిపారు.ఈ పర్యటనలో అదనపు కలెక్టర్ వెంట మధిర మండల తహసీల్దార్ ఆర్.రాంబాబు,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ సిబ్బంది సాయిలు కుటుంబానికి సమ్మి గౌడ్ ఫౌండేషన్ పరామర్శ



**-పేదల కుటుంబాలకు సమ్మయ్య గౌడ్ సేవలు అభినందనీయం**
**-యువ నాయకులు బత్తుల నరేష్**
**-సాయిలు కుటుంబానికి 1క్వింటా బియ్యం నెలసరి నిత్యావసర వస్తువులు అందజేత**



**కేసముద్రం, నవంబర్ 29, (తరంగాలు)**
కేసముద్రం మండలం అర్పణపల్లి గ్రామానికి చెందిన పందుల సాయిలు గత 30 సంవత్సరాల నుండి గ్రామపంచాయతీ సిబ్బంది గా సేవలు అందిస్తుండగా ఇటీవల అనారోగ్యంతో మరణించడం జరిగింది.కాగా సాయిలు భార్య ఉప్పలమ్మ,కుమార్తెలు కనక లక్ష్మి శాంతమ్మ,ఎల్లమ్మ, దేవమ్మ లను పరామర్శించారు.ఈ సందర్భంగా వారి చిత్రపటానికి నివాళులు అర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పించారు గోపా డివిజన్ అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్.అనంతరం వారి కుటుంబానికి 1క్వింటా బియ్యం నెలకు సరిపడా నిత్యవసర వస్తువులను అందజేసి వారి కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటానని భరోసా కల్పించారు.ఈ సందర్భంగా యువ నాయకులు బత్తుల నరేష్ మాట్లాడుతూ సమ్మయ్య గౌడ్ బడుగు బలహీన అట్టడుగు వర్గాలకు ఆశాజ్యోతి గా కులమతాలకతీతంగా,రాజకీయాల కతీతంగా పేద కుటుంబాలకు ఆపద్బాంధవుడిగా అండగా ఉంటూ వారికి సహాయం అందిస్తున్న సమ్మయ్య గౌడ్ మంచితనాన్ని,ఔన్నత్యాన్ని అభినందిస్తూ కృతజ్ఞతలు తెలిపారు.ఈ పరామర్శలో సమ్మి గౌడ్ వెంట ఫౌండేషన్ గౌరవ సలహాదారులు సామల నర్సయ్య,ఎర్రం శెట్టి అశోక్,కొండేటి కళాధర్,పబ్బతి ప్రశాంత్ గౌడ్,బబ్బురు ఉప్పలయ్య,మోడం రాజు,ఎస్కే జాని,వెలుగొండ కరుణాకర్ బిర్రు సుదర్శన్,గుండాల కృష్ణస్వామి,మచ్చ భద్రయ్య,ఎండి సైదులు,గంధం వెంకన్న,గంధసిరి యాదగిరి,వేల్పుగొండ అశోక్,వేముల నవీన్,లాజరు,గుర్రాల భద్రయ్య,గంధం సంతోష్,శ్రీనివాస్, కాటయ్య, సురేష్, యాకయ్య, కంచ కటయ్య,దుర్గమ్మ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ నిర్మాణాలు కూల్చేది ఎన్నడో?







**-పట్టించుకోని కేసముద్రం గ్రామ పంచాయతీ అధికారులు**
**-సంవత్సరాలుగా సాగుతున్న అక్రమ నిర్మాణ సమస్య**
**-నోటీసులతో చేతులు దులుపుకుంటున్నారు...**
**-చేతులు తడిపినందుకేనా అనే అనుమానాలు?**

**కేసముద్రం,నవంబర్ 29, (తరంగాలు)**
కేసముద్రం మండల కేంద్రం లో అక్రమ నిర్మాణాలు యాదేచ్చకంగా కొనసాగుతున్నాయి.ఇది అధికారుల అలసత్వమా? నిర్లక్ష్యమ? లేక అక్రమ నిర్మాణదారుల బరితెగింపులా అనీ కేసముద్రం పట్టణ ప్రజలు ముక్కున వెలుసుకుంట్టున్న పరిస్థితి నెలకొంది.ఒక సామాన్యుడు రెండు గదుల గృహ నిర్మాణం చేపట్టాలంటే పర్మిషన్ల పేరుతో గ్రామ పంచాయతీ కార్యాలయం చుట్టూ చెప్పులు అరిగేలా తిప్పించుకునే అధికారులు అదే బడా వ్యాపారస్తుల నిర్మాణ సముదాయలకు ఎలాంటి అనుమతులు తీసుకోకుండానే నిర్మాణాలు పూర్తి అవుతున్నాయి. యాదేచ్చకంగా అధికారుల కళ్ళేదుట బహుళ అంతస్తుల అక్రమ నిర్మాణాలు నిర్మించినా కూడా అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం వల్ల అనేక అనుమానాలకు తావిస్తుంది..వివరలోకి వెళితే కేసముద్రం మండల కేంద్రం నడిబొడ్డున మార్కెట్ రోడ్ లో భద్రకాళి టెక్స్టైల్స్ షాపింగ్ కాంప్లెక్స్ జి ప్లస్ టు అనుమతులు పొంది పంచాయతీరాజ్ చట్టం - 2018 నియమ నిబంధనలను అతిక్రమించి జి ప్లస్ టు ఉన్న నిర్మాణాన్ని బహుళ అంతస్తుల ఐదు పోర్లతో నిర్మాణం చేపట్టి ఎలాంటి ఫైర్ సేఫ్టీ రూల్స్ పాటించకుండా నిర్మాణం చేపట్టారు.అట్టి ప్రదేశంలో అంత పెద్ద బహుళ అంతస్తులు నిర్మాణానికి అనువైన ప్రదేశమేనా? అంతటి అంతస్థకు ఆ ప్రదేశంలోని నేల సరి అయినదేనా అని, అనేక ప్రశ్నలకు తావిస్తున్నది. అట్టి బహుళ అంతస్తుల నిర్మాణంతో చుట్టుపక్కల ఉన్నటువంటి నిర్మాణాలకు ప్రమాదం జరుగుతుందా అనేది చర్చ జరుగుతుంది.గతంలో ఈ షాపింగ్ కాంప్లెక్స్ అదనపు అంతస్తుల నిర్మిస్తున్న సమయంలో ఒక భవన నిర్మాణ కార్మికుడు పై అంతస్తూ నుండి పడి మృతి చెందిన కూడా ఏ మాత్రం నిర్మాణం ఆపకుండా నిర్మాణాలు పూర్తి చేసిన పరిస్థితి ఉంటే అధికారులు షాపింగ్ కాంప్లెక్స్ యజమాని తో కుమ్మక్కై అయ్యారని ఆరోపణలు బాహాటంగానే వినిపిస్తున్నాయి. ఎన్నో సంవత్సరాలుగా ఈ తతంగం జరుగుతున్న కూడా అధికారులు కేవలం నోటీసులతోనే సరిపెడుతున్నారు తప్ప ఎలాంటి చర్యలు పాల్పడకపోవడం ఆంతర్యం ఏమిటో అనేది అంతుచిక్కని ప్రశ్నగా మారింది. అధికారులు చట్టలను కేవలం నిరుపేదలపైనే ప్రయోగిస్తారు.బడా వ్యాపారస్థులకు కొమ్మకాస్తున్నారు అనేది ప్రజల ఆరోపణలను నిజం చేసే పరిస్థితులు నెలకొన్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఇట్టి సమస్యపై వెంటనే స్పందించి చట్టానికి లోబడి చర్యలు తీసుకుంటారని,అలాగే ఇంకా ఎలాంటి ప్రమాదాలు జరగకుండా చూస్తారని, చట్టాలపై నమ్మకం కలిగిస్తారని ప్రజలు కోరుకుంటున్నారు.

# పాలేరు నియోజకవర్గం నుండి ప్రతిపాదించిన రెండు రైల్వే లైన్లను మార్చండి

**-ప్రత్యామ్నాయంగా డోర్నకల్, వెన్నారం, మన్నెగూడెం..మరిపెడ, మోతె మీదుగా తుది అలైన్‌మెంట్ మంజూరు చేయండి**
**-బోర్డు చైర్మన్ ను కోరిన ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం:**
పాలేరు నియోజకవర్గ అన్ని మండలాల్లోని సారవంతమైన భూముల్లోంచి, స్తంభాద్రి అర్బన్ డెవలప్ మెంట్ అథారిటీ (సుడా) అతి ఖరీదైన స్థలాల్లోంచి వెళ్లేలా ప్రతిపాదించిన డోర్నకల్ - మిర్యాలగూడ, గద్వాల రైల్వే లైన్ తో ఇక్కడి ప్రజలు తీవ్రంగా నష్టపోతారని.. లైన్ ను కచ్చితంగా మార్చాల్సిందేనని ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి రైల్వే బోర్డు చైర్మన్ సతీష్ కుమార్ ను కోరారు. ఢిల్లీలో గురువారం రైల్వే ప్రధాన కార్యాలయంలో చైర్మన్ ను కలిసి.. ఈ మేరకు విన్నవించారు. డోర్నకల్ నుంచి వయా పాపడ్ పల్లి - జాన్ పహాడ్ ( మిర్యాలగూడ), అలాగే డోర్నకల్- గద్వాల రైల్వే లైన్లు పూర్తిగా పాలేరు నియోజకవర్గ%శీ% మీదుగా వెళ్లనుండడంతో.. ఈ ప్రాంత వాసులకు తీరని నష్టం చేకూరుతుందని అన్నారు. రైతులు సారవంతమైన భూముల్ని కోల్పోతారని తెలిపారు.ప్రత్యామ్నాయ రైల్వే లైనే ఉత్తమం ఖమ్మంలో అదనంగా.. మూడో రైల్వే లైన్ నిర్మాణం పూర్తి దశకు వచ్చిందని.. ఇక్కడికి ఆరు జాతీయ రహదారులతో అనుసంధానం ఉందని.. ఈ ప్రాంతంలో కొత్తగా రైల్వే లైన్ తో ప్రజలను తీవ్రంగా నష్టపరచడం కంటే.. ప్రత్యామ్నాయ మార్గం చూడటమే ఉత్తమమని ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి సూచించారు. కొత్త లైన్ పూర్తిగా పాలేరు నియోజకవర్గంలోంచే వెళ్తుండడంతో.. ఇక్కడ భూముల సేకరణకు ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత ఉందని, భారీ వ్యయంతో కూడిందని తెలిపారు. ప్రత్యామ్నాయంగా సూచిస్తున్న.. డోర్నకల్- వయా వెన్నారం, మన్నెగూడెం, మరిపెడ, మోతేలమీదుగా కొత్త లైన్ నిర్మించాలని సూచించారు. మరిపెడ.. మోతే మీదుగా అయితే దూరం, వ్యయభారం తగ్గుతాయి.. డోర్నకల్- మిర్యాలగూడ(జాన్ పహాడ్) నూతన రైల్వే లైన్ ను పాలేరు నియోజకవర మీదుగా కాకుండా.. ప్రత్యామ్నాయ వెన్నారం..మన్నెగూడెం, మరిపెడ, మోతే మీదుగా నిర్మిస్తే.. మొత్తం 124 కిలోమీటర్ల నుంచి 19 కి. మీ. దూరం తగ్గుతుందని ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి రైల్వే బోర్డు చైర్మన్ కు వివరించారు. అలాగే.. భూ సేకరణ వ్యయం బాగా తగ్గి.. ఇటు లైన్ నిర్మాణ ఖర్చుకు సంబంధించి ప్రభుత్వానికి, రైల్వేకు రూ. కోట్లాది రూపాయలు ఆదా అవుతాయని తెలిపారు. పాలేరుకు బదులు..ప్రత్యామ్నాయ రైల్వే మార్గం చూస్తామని రైల్వే బోర్డు చైర్మన్ హామీ ఇచ్చారు. ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి.. ఇచ్చిన వినతి ప్రకారం పాలేరు నియోజకవర్గంలో వందలాదిమంది ఇబ్బంది పడుతున్నారన్న వివరణతో రైల్వే బోర్డు చైర్మన్, సీఈఓ సతీష్ కుమార్ స్పందించారు. తీవ్రంగా నష్టపరచనున్న కొత్త రైల్వే లైన్ పై పాలేరు నియోజకవర్గ ప్రజలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారని.. ఎంపీ సుదీర్ఘంగా,సవివరంగా తెలియజేయడంతో రైల్వే బోర్డు చైర్మన్ సానుకూలంగా స్పందించారు. ఇంతకుముందు అనుకున్న లైన్ పై.. పున:పరిశీలన చేస్తామని అన్నారు. కచ్చితంగా.. ఈ లైన్ కు బదులు.. ప్రత్యామ్నాయంగా ఎంపీ గారు సూచిస్తున్న.. డోర్నకల్ వెన్నారం, మన్నెగూడెం, మరిపెడ, మోతే మీదుగా కొత్త రైల్వే లైన్ ను నిర్మిస్తామని ఎంపీ రఘురాం రెడ్డి కి అభయమిచ్చారు.

# ఘనంగా నారాయణ ప్రీమియర్ లీగ్ క్రీడోత్సవాలు

**-ప్రతిభ కనబర్చిన జనగామ విద్యార్థులు...**



**రఘునాథపల్లి, నవంబర్,29 (తరంగాలు)**
గ్రేటర్ వరంగల్ 47వ డివిజన్ పరిధిలోని నారాయణ ఇ టెక్నో స్కూల్లో నారాయణ ప్రీమియర్ లీగ్ క్రీడోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి , ఎంఈఓ మనోజ్ కుమార్, డిప్యూటీ ఫైర్ ఆఫీసర్ శంకర్ లింగం, జోనల్ డీజీఎం రిజ్వానా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని, క్రీడలతో శారీరక, మానసిక ఉల్లాసం కలుగుతుందన్నారు. డీజీఎం రిజ్వానా మాట్లాడుతూ క్రీడలతో నాయకత్వ లక్షణాలు అలవడుతాయని అన్నారు. అనంతరం క్రీడా పోటీల్లో గొలుపొందిన విజేతలకు బహుమతులను అందజేశారు. వరంగల్ జోనల్ స్థాయిలో నిర్వహించిన కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, త్రో బాల్, చెస్ పోటీల్లో జనగామ బ్రాంచ్ ప్రథమ స్థానంలో నిలిచి ట్రోఫీలను కైవసం చేసుకుంది. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ప్రిన్సిపాల్ శ్రీనివాస చారి, కోఆర్డినేటర్లు సాయి కృష్ణ, శ్యామల, శిరీష, ప్రిన్సిపాల్స్ ఫర్హానా, అనిత, అలేఖ్య, ఆర్ ఎస్ టి లక్పతి, ఆర్ ఎన్ డి కమలాకర్, పీఈటీలు ఘన శ్యామ్, మహేష్, సుమన్ గౌడ్ పాల్గొన్నారు...

# విద్యార్థుల ప్రాణాలు పోతున్న పట్టించుకోని ప్రభుత్వం,అధికార యంత్రాంగం

**నేటి ప్రభుత్వ పాఠశాలల బంద్ ను విజయవంతం చేయండి**



**పాలేరు ఆర్సీ,29నవంబర్,తరంగాలు:**
విద్యార్థుల ప్రాణాలు పోతున్న రాష్ట్ర ప్రభుత్వం,అధికార యంత్రాంగం పట్టించుకోవడం లేదని ఎస్ఎఫ్ఐ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు పొనుకుల సుధాకర్ అన్నారు.శుక్రవారం పాలేరు డివిజన్ కూసుమంచి మండల కేంద్రంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు సుధాకర్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా గత నెల రోజుల నుండి కలుషిత ఆహారంతో విద్యార్థుల ప్రాణాలు పోతున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారులు పట్టించుకోకుండా విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతుందన్నారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టకుండా దొడ్డు బియ్యంతో నాసిరకమైన కూరగాయలతో భోజనం పెడుతున్నారని ఆరోపించారు.గురుకుల,సంక్షేమ హాస్టల్లు,జిల్లా పరిషత్,ప్రాథమిక పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం నాణ్యత లేని కారణంగా రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులు ఫుడ్ ఫయిజాన్ తోఅస్వస్థకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.వరుస ఘటనలపై ముఖ్యమంత్రి బాధ్యత వహించాలని,అలాగే ఫుడ్ ఫాయిజన్ తో మృతి చెందిన విద్యార్థుల మృతికి కూడా ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు.నేటి రాష్ట్ర వ్యాప్త ప్రభుత్వ పాఠశాలల బంద్ ను విజయవంతం చేయాలని ఈ సందర్భంగా వారు విద్యార్థులకు, పాఠశాలల యజమాన్యాలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యుడు శీలం ఉమేష్, విద్యార్థులు నాగేశ్వరావు,నవదీప్,గణేస్,సాయి, తదితరులు పాల్గొన్నారు.

# దీక్షా దివస్ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్







**ఆంథోల్,తరంగాలు:**
టిఆర్ఎస్ నాయకులు టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు శుక్రవారం సంగారెడ్డిలోని జిల్లా టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జరిగిన దీక్షా దివస్ కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు పాల్గొని మాట్లాడారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ఎమ్మెల్యే చింతా ప్రభాకర్,జిల్లా ఇంఛార్జి మాజి కార్పొరేషన్ చైర్మన్ దేవీ ప్రసాద్,ఎమ్మెల్యే మాణిక్ రావు,మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి,మాజీ జడ్పీ చైర్ పర్సన్ పి మంజు,జైపాల్ రెడ్డి, నాయకులు పట్నం మాణిక్యం,పి.నారాయణ, భిరయ్య యాదవ్,పల్లె సంజీవయ్య,లక్ష్మీకాంత్ రెడ్డి, లింగా గౌడ్,మల్లిఖార్జున్ గుప్త, రామగౌడ్,బి.వీరప్ప, చాపల వెంకటేశం,చేవెళ్ల విఠల్,ఖాజపాష,మహేష్ యాదవ్,బిర్ల శంకర్,నాయికొటీ అశోక్, అరే సురేష్, సాయి కుమార్,ఇమ్రాన్ ఖాన్ భారీ సంఖ్యలో బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అందరికీ సంక్షేమ పథకాలు అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

**కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీలో ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి**



**పాలకుర్తి,29నవంబర్, (తరంగాలు ):**
రాష్ట్రంలో ఆర్థిక సంక్షోభం ఉన్నప్పటికీ,అందరికీ సంక్షేమ పథకాలు అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి తెలిపారు. శుక్రవారం పాలకుర్తి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పాలకుర్తి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 87 మంది లబ్ధిదారులకు మంజూరైన 87,10,092 రూపాయల విలువ గల కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని అన్నారు.పేద ప్రజల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని,ఒకవైపు అభివృద్ధి,మరోవైపు సంక్షేమంతో రాష్ట్రం ప్రగతి పథంలో దూసుకుపోతుందన్నారు.నిరుపేదలు ఆసుపత్రిలో ఆపద కాలంలో ఖర్చుపెట్టిన సొమ్మును ముఖ్యమంత్రి దయార్ధ హృదయంతో సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా తిరిగి చెల్లిస్తున్నారని తెలిపారు.

# బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డివి మతిలేని మాటలు

**టీపీసీసీ గీత సెల్ సెక్రటరీ రావుల వెంకట రమేష్ గౌడ్**



**హనుమకొండ,29నవంబర్,(తరంగాలు ):** అధికారం కోల్పోయి నిజామాబాద్ టిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు,మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ పై మతిలేని మాటలు మాట్లాడుతున్నారని నిరాధారణమైన ఆరోపణలు చేయడం మానుకోవాలని టీపీసీసీ గీత సెల్ సెక్రటరీ రావుల వెంకట రమేష్ గౌడ్ హెచ్చరించారు.సౌమ్యుడిగా,నీతి నిజాయితీకి మారుపేరుగా మహేష్ కుమార్ గౌడ్ జీవితం తెరిచిన పుస్తకం లాంటిదని కొనియాడారు.కాంగ్రెస్ పార్టీలో సామాన్య కార్యకర్త స్థాయి నుండి నేడు పీసీసీ అధ్యక్షుడిగా ఎదిగితే ఓర్వలేక నిరాధారణమైన ఆరోపణలు చేయడం మంచిది కాదని జీవన్ రెడ్డిని హెచ్చరించారు.జీవన్ రెడ్డి కెసిఆర్ కు కాపలా కుక్క అని ఆయన చేసిన నిరాధారణమైన ఆరోపణలు పట్టించుకోనవసరం లేదన్నారు.గౌడ సామాజిక వర్గం నుండి అంచలంచెలుగా ఎదిగి పిసిసి అధ్యక్షుడి హోదాలో ఉంటే చూసి ఓర్వలేక నిరాధారణమైన ఆరోపణలు చేస్తే చూస్తూ ఊరుకోమని అన్నారు పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ పై మరోసారి నోరు జారితే తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు.

# వర్ధన్నపేట మున్సిపాలిటీలో కేంద్ర బృందం పర్యటన





**వర్ధన్నపేట,29నవంబర్,(తరంగాలు ):** వర్ధన్నపేట మున్సిపాలిటిలో శుక్రవారం కేంద్ర బృందం బృందం అధికారులు సందీప్,టి.కె సింగ్,శుభం అరూర,శోభ రావత్ పర్యటించారు.ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం నుండి వచ్చిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనుల గురించి కేంద్ర బృందం వివరాలు అడిగి తెలుసుకున్నారు.ముఖ్యంగా అమృత్ 2.0 నుండి చేసే పనులలో వాటర్ ట్యాంక్ నిర్మాణం పనులను, వీధి విక్రయస్తులు తీసుకున్న రుణాలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం వర్ధన్నపేట ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని సందర్శించి, ఆయుష్మాన్ భారత్ గురించి ఏ విదంగా కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు చేరుతున్నాయో మున్సిపల్ కమీషనర్ ఇ.సుధీర్ కుమార్ వివరించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ అంగోతు అరుణ,ఆసుపత్రి సూపరిడెంట్ రాంమూర్తి,మెప్మా ఏడిఎంసి వహిదా,మున్సిపల్ అధికారులు,రిసోర్స్ పర్సన్ లు,తదితరులు పాల్గొన్నారు.

# వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన వ్యవసాయ కమిషన్ సభ్యులు కె వి ఎన్ రెడ్డి




**వంగూరు,29 నవంబర్ (తరంగాలు ):** వంగూరు మండల పరిధిలోని కొండారెడ్డిపల్లి గ్రామంలో ఈరోజు ప్రజా పాలన రైతుల పండుగలో భాగంగా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యుడు కెవిన్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రైతుల సంక్షేమం కోసం ఎన్నో కార్యక్రమాలు చేపడుతున్నారని, రైతుల సమస్యలను ఎల్లప్పుడూ ప్రస్తావిస్తూ, నెరవేరుస్తూ, రైతుల పక్షపాతిగా ప్రజా సంక్షేమం వైపు దూసుకెళ్తున్నారని అన్నారు.ప్రజా సంక్షేమం ఆయుధంగా ప్రజల కొరకే మా పోరాటం కొనసాగుతుందని, రైతులు మరియు రైతు మహిళల సమస్యలు త్వరలోనే పరిష్కారమవుతాయని, రైతులకు గిట్టుబాటు ధరలు త్వరలోనే అందుబాటులోకి వస్తాయని కేవీఎన్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో వంగూర్ సింగల్ విండో చైర్మన్ సురేందర్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ వేమారెడ్డి, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాఘవేందర్, విష్ణు సాయి బాబా, రాఘవేందర్ రెడ్డి, జై సింహా రెడ్డి, జంగయ్య, రాములు తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**-మార్కెట్ చైర్మన్ గంటా సంజీవరెడ్డి**




**కేసముద్ర,నవంబర్ 29, (తరంగాలు)** రైతు సంక్షేమమే ధ్యేయంగా సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని కేసముద్రం మార్కెట్ చైర్మన్ గంటా సంజీవరెడ్డి అన్నారు.ప్రజా పాలన ఒక సంవత్సరం పూర్తయిన సందర్భంగా కేసముద్రం వ్యవసాయ మార్కెట్లో రైతుల పండుగ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా మార్కెట్ చైర్మన్ గంటా సంజీవరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమానికి మారుపేరు అని,రైతులకు ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీల మేరకు రెండు లక్షల రూపాయల రుణమాఫీ కార్యక్రమాన్ని అమలు చేసిందన్నారు.అలాగే సన్న ధాన్యానికి క్వింటాలుకు అదనంగా 500 రూపాయల చొప్పున బోనస్ ఇస్తుందని తెలిపారు.సాంకేతిక కారణాలతో రుణమాఫీ కానీ రైతులకు ఈ ఏడాది డిసెంబర్లో గా పూర్తి చేస్తామని వివరించారు. కేసముద్రం వ్యవసాయ మార్కెట్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పక్షపాతిగా వ్యవహరిస్తుందని,రైతులకు ఎలాంటి కష్టం రాకుండా చూసుకునే బాధ్యత తమ ప్రజా ప్రభుత్వానిది అని అన్నారు.ఈ సందర్భంగా వివిధ గ్రామాల రైతులను ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ పెద్దబోయిన ఐలు మల్లు, సొసైటీ వైస్ చైర్మన్ అంబటి మహేందర్రెడ్డి, అల్లం నాగేశ్వరరావు, ప్రత్యేక శ్రేణి కార్యదర్శి అమరలింగేశ్వరరావు, గ్రేడ్ -3 కార్యదర్శి రాజేంద్రప్రసాద్, డైరెక్టర్లు ఓలం రమేష్,చిదురాల వసంతరావు, చింతకుంట్ల యాదగిరి,గోపి మధుసూదన్,కొత్తం రాము,ఆవుల శ్రీనివాస్,కాకి విజయ, రైతు సంఘాల ప్రతినిధులు దామోదర్ రెడ్డి, యాకూబ్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి, చెన్నారెడ్డి,సుధాకర్, పిసిసి సభ్యులు దస్రు నాయక్,కాంగ్రెస్ సీనియర్ నాయకులు బండారు దయాకర్,పట్టణ అధ్యక్షుడు రావుల మురళి మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# మానవ సంబంధాలన్నీ ఆర్థిక సంబంధాలే

**-మానవత్వం మరిచి పోతున్న మనుషులు**

**-లెఫ్ట్,బహుజన సిద్ధాంతాల నుండి వచ్చిన మానవ సంబంధాలన్నీ ఆర్థిక సంబంధాలే**

**-కల్మషం లేని చిన్నతనం లోని ప్రేమలు,పెద్దయ్యాక కనుమరుగవుతున్నాయి**

**-ఏ వర్గాల నుండి ఎదిగామో అదే వర్గాలకు నష్టం చేస్తున్నాం**

**-సాదాసీదా జీవన విధానం దీనికి అంతిమ పరిష్కారం**



**హన్మకొండ ప్రతినిధి నవంబర్ 29 (తరంగాలు)** ఎన్నో పుస్తకాలు లెఫ్ట్ సిద్ధాంతాలు,బహుజన సిద్ధాంతాలు,మేధావులు,తత్వవేత్తలు, రాజకీయ నాయకులు రాసిన పుస్తకాల అధ్యయనం చేసిన,ధర్మ, అధర్మాలు వివిధ మత గ్రంధాలు, సాంప్రదాయాలు, సాంస్కృతులు అధ్యయనం చేసిన అన్ని ఆధిపత్యంలో కొట్టుమిట్టాడుతున్నాయి అని కనులకు కట్టినట్టుగా చెప్పబడ్డాయి, మనిషి యొక్క ఆలోచనలు ఎదుగుదల తన విధ్వంసానికి నాందిగా మారుతున్నాయి, చిన్నతనంలో ప్రేమను కనబరుస్తూ తనకున్న ప్రపంచంలో మానవ సంబంధాలే గొప్పవని ఆ చిన్న ప్రపంచంలో కనపడిన మనుషుల మీద ప్రేమను చూపుతూ కల్మషం లేని జీవితాన్ని ఆ బాల్య ప్రపంచం లో చూస్తారు.అలా అని ముందుకు సాగుతున్న మనిషి కాలంతో పాటు అన్ని రకాలుగా ఎదుగుతూ సమాజాన్ని చదువుతూ,చుట్టూ ఉన్న మనుషులను చదువుతూ, కల్మషం లేని మనసుకు కోసం ఎదురు చూసి సమాజమంతా కూడా దుర్మార్గంగా దోపిడితత్వంతో నిండి ఉంటే మనిషి యొక్క విలువలను కోల్పోతున్నాయి, స్వార్థం పెరిగిన సమాజాన్ని చూసి తాను ఒక స్వార్థపరుడుగా మారి తోటి మనిషిని ఇబ్బంది పెడుతున్నాను అని సోయి మరిచిపోయితున్నాడు. కుటుంబాలను,వ్యవస్థను నాశనం చేస్తూ తన ఎదుగుదలను పెంచుకుంటూ,సామాన్యులను, పేదవారిని నిస్సహాలను తొక్కుతూ ఒక్కొక్క మేటు ఎక్కుతున్నాడు,ఏ సమస్య పరిష్కారం కావాలన్నా డబ్బుతో ముడి పెడుతున్నాడు, అందుకే ఆనాడు తత్వవేత్తలు మహనీయులు చెప్పిన మాట మానవ సంబంధాలన్నీ కూడా ఆర్థిక సంబంధాలే అది నిర్మొహమాటంగా నిజం సమాజంలో జరుగుతున్న ప్రతి విషయంలోనూ లంచం దోపిడీ దౌర్జన్యం ఆదిపత్యం ఇలా ఏదోరకంగా తోటి వారిని దోచుకుంటూనే వెళుతున్నాను రక్షించాల్సిన పోలీస్ స్టేషన్లో , ప్రభుత్వ రంగాల్లో లంచాలతో పీడిస్తున్నారు,మరో వైపు రాజకీయ అండ రౌడీయిజం రెండూ లేని సామాన్యునికి ఏ ప్రభుత్వ రంగంలో కూడా న్యాయం జరగడం లేదు పైగా లంచం పేరుతో నిస్సహాయుల దగ్గర డబ్బులు లాగుతున్నారు, వ్యవస్థను దుర్మార్గంగా నాశనం చేస్తున్నారు,కాలంతో పాటు మనిషి మేధస్సు పెరుగుతుంది,ఆధునిక వ్యవస్థలో కొత్త ఆవిష్కరణలు జరుగుతున్నాయి,మనిషి భూమి మీద నుండి చంద్రమండలం పైన మరియు ఇతర గ్రహాల పైన అడుగు మోపి తన మేధస్సును మానవ జాతి ఉపయోగపడాలని ప్రయత్నాలు చేస్తుంటే త్యాగాలు చేసి ప్రాణాలు కోల్పోతూ సాటి మనిషి కోసం మార్పులు తీసుకొస్తుంటే మరోవైపు విధ్వంసం రాజకీయ ముసుగులో మత,కుల వ్యవస్థను పోషిస్తూ దుర్మార్గంగా తోటి మనిషి జీవితాన్ని ఆగం చేస్తున్నారు నా మనస్సాక్షిగా చెబుతున్నాను పునర్జన్మ ఉందో లేదో నాకు తెలియదు కానీ మనిషి పుట్టుక ఒక్కసారే జరుగుతుంది మరణం కూడా ఒకసారే అలాంటి జీవితం స్వేచ్ఛ,సమానత్వం కొన్ని ఆశలతో అందంగా సుఖ సంతోషాలతో సాగాలి,చివరిగా మనిషి ప్రశాంతగా తన జీవితాన్ని గడపాలి అనేది నా అభిప్రాయం, లక్ష్యాలను కేవలం తమ ఆధిపత్యం కోసం నాశనం చేస్తున్నటువంటి వ్యక్తి అధికారం అనే ముసుగు ద్వారా సాటి మనిషిని దుర్మార్గంగా దోపిడీ చేస్తున్నారు,ఒక మనిషిని కొల్లగొట్టడం అంటే వారి కుటుంబాన్ని ఆ కుటుంబంతో సత్సంబంధాలు ఉన్న మరి కొన్ని కుటుంబాలు,వారి స్నేహితులను ఇలా ఒకరితో మొదలై వందలు, వేల వరకు వారిపై ఆధారపడిన వ్యక్తుల జీవితాలను కూడా ఆగం చేస్తాయి,మరి పరిష్కారమేంటి ఇది ఎక్కడ ఆగిపోతుంది,ఆనాడు తన సామ్రాజ్యాన్ని తన ఆస్తులను రాజ్యాన్ని అన్నిటిని వదిలి శాంతి మార్గంలో పయనించి ఎంతో మందికి బోధనలు నేర్పించి ఆదర్శంగా నిలిచిన గౌతమ్ బుద్ధుని మార్గమే చివరి పరిష్కారం స్వార్థం వదిలి,నాది అనేది వదిలి మనది అనే స్థాయికి మనిషి ఎదిగినప్పుడు,నేను,మా వారు అని కాకుండా అందరం అనే అభిప్రాయానికి మనిషి వచ్చినప్పుడు,ఈ భూమి మీదికి తాత్కాలికంగా వనరులను అనుభవించి వెళ్లే సామాన్యుడిగా మాత్రమే మనిషి ఆలోచనలు ఉంటే పక్కవాడికి నష్టం జరగదని అలా సమాజ నిర్మాణంతో పాటు సుఖ సంతోషాలతో ప్రజలు జీవించే అవకాశం ఉందని చెప్పినా ఆ బుద్ధుడి బోధనలో నిజాయితీ ఉంది పరిష్కారం అది కనుక నెరవేరితే మనిషి మానవత్వం విలువలతో పది కాలాలపాటు సుఖసంతోషాలతో మానవ సంబంధాలు బలపడుతూ మంచి మార్గంలో పయనించే అవకాశం ఉంటుందని మానవ సంబంధాల ఆర్థిక సంబంధాలు కాకుండా ప్రేమ అనురాగం ఆప్యాయలతో ఉండి బంగారు భవిష్యత్తు కోసం నిర్మాణం జరుగుతుందని,మనిషి విలువలతో

# విద్యార్థుల్లో చదువుతో పాటు వైజ్ఞానిక జ్ఞానాన్ని పెంపొందించాలి

**-వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు**



**హనుమకొండ,29నవంబర్,(తరంగాలు ):** విద్యార్థుల్లో చదువుతో పాటు వైజ్ఞానిక పరమైన జ్ఞానాన్ని పెంపొందించుకోవడానికి వైజ్ఞానిక ప్రదర్శన ఒక వేదికగా నిలుస్తుందని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు.హనుమకొండ ప్రశాంత్ నగర్ లోని తేజస్వి పాఠశాలలో జరుగతున్న జిల్లా స్థాయి విద్య వైజ్ఞానిక ప్రదర్శన కార్యక్రమంలో సభ అధ్యక్షుడు వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి,పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి,శాసన మండలి సభ్యులు అలుగువెల్లి నర్సిరెడ్డితో కలిసి ముఖ్య అతిథిగా వర్ధన్నపేట ఎమ్మెల్యే,విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు పాల్గొన్నారు.విద్యార్థుల అపూర్వ స్వాగతాల మధ్య కార్యక్రమం ప్రారంభించుకోని సర్ సీవీ రామన్,మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం ఆజాద్ చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులు అర్పించిన అనంతరం జ్యోతి ప్రజ్వలన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ సైన్స్ పట్ల విద్యార్థులు అవగాహన పెంచుకోవాలన్నారు.సైన్స్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్దులకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థికి 10 వేల రూపాయలు అందిస్తున్నారని తెలిపారు.ఈ వేదిక ద్వారా ప్రభుత్వ,ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు ఏకమవుతూ వైజ్ఞానికి ప్రదర్శన చేపట్టడం చాలా శుభ పరిణామన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యాశాఖలో సమూల మార్పులను తీసుకువస్తున్నారని, రానున్న రోజుల్లో నాణ్యమైన ప్రమాణాలతో కూడిన విద్యను అందిస్తామని తెలిపారు.విద్యార్థులు మేదస్సు మరింత పెంపొందించుకోవాలని అభిలాషించారు.ఎందరో



మహనీయుల స్ఫూర్తిదాయకమైన బాటలో ఈ తరం విద్యార్థులు ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని దీవించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రావిణ్య,డిఇవో వాసంతి,ప్రభుత్వ,ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయులు,విద్యార్థులు,జిల్లా మండల స్థాయి అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

తరంగాలు Tharangalu Daily News Paper

# కాంట్రాక్టు టీచర్లు,నాన్ టీచింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి

**-కమిషనర్ ఆఫీసు ముందు ఎల్.హెచ్.పీస్ ధర్నా,**
**-ప్రభుత్వం స్పందించకపోతే ఉద్యమం ఉధృతం**
**-ఎల్.హెచ్.పి.ఎస్ జాతీయ అధ్యక్షులు జాటోత్ కిషన్ నాయక్.**
**-కమిషనర్ కు వినతి పత్రాన్ని సమర్పించిన గిరిజన సంఘాలు**



**హన్మకొండ ప్రతినిధి నవంబర్ 29 (తరంగాలు)** గిరిజన సంక్షేమ శాఖలోని గిరిజన గురుకుల,ఆశ్రమ పాఠశాలల కాంట్రాక్టు టీచర్లు,నాన్ టీచింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని గిరిజన శాఖ కమిషనర్ ఆఫీసు ముందు లంబాడి హక్కుల పోరాట సమితి (ఎల్.హెచ్.పి.ఎస్) ధర్నా నిర్వహించారు. అనంతరం గిరిజన సంక్షేమ శాఖ కమిషనర్ కు,గురుకులాల సెక్రటరీ లకు మెమొరాండం ఇచ్చారు.ఈ సందర్భంగా జాతీయ అధ్యక్షులు జాటోత్ కిషన్ నాయక్,రాష్ట్ర అధ్యక్షులు అజ్మీర పూల్ సింగ్ నాయక్,ఆదివాసి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు బచ్చల ఎర్రయ్య లు వినతి పత్రాన్ని సమర్పించిన వారిలో ఉన్నారు.ఎల్.హెచ్. పి.ఎస్ జాతీయ ప్రెసిడెంట్ జాటోత్ కిషన్ నాయక్ మాట్లాడుతూ రాష్ట్రంలోని గిరిజన సంక్షేమ గురుకులంలో 451 మంది బోధ నేతర కాంట్రాక్టు ఉద్యోగులు,గిరిజన ఆశ్రమ పాఠశాలలో 1804 మంది కాంట్రాక్టు ఉపాధ్యాయులు 25 సంవత్సరాల నుంచి విధులను నిర్వహిస్తున్న పాలకులు రెగ్యులర్ చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.రెగ్యులర్ అయ్యేవరకు టైం స్కేల్ అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.గిరిజన గురుకుల బోధనేతర కాంట్రాక్టు ఉద్యోగులకు 12 నెలల జీతం ఇప్పించుటకై గిరిజన కమిషనర్ ప్రత్యేక చొరవ తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.గిరిజన గురుకులంలో కళాశాల,పాఠశాలలో ఉద్యోగం చేస్తున్న పార్ట్ టైం ఉద్యోగులకు జీతాలు పెంచాలని,ఉద్యోగ భద్రత కల్పించాలని రిమాండ్ చేశారు.అవుట్సోర్సింగ్,స్విపింగ్ శానిటేషన్,క్యాటరింగ్ టెండర్ విధానాన్ని పూర్తిగా రద్దుచేసి ఉద్యోగ అవకాశాలు కల్పించాలనిఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్న కాంటిజెన్సీ వర్కర్,దినసరి ఉద్యోగులకు వేతనాలు పెంచి ఉద్యోగ భద్రత కల్పించాలని పూల్ సింగ్ నాయక్ వివరించారు. నాలుగవ తరగతి ఉద్యోగులకు 50 లక్షల ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని,ప్రతి కుటుంబానికి హెల్త్ కార్డు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బచ్చల ఎర్రయ్య రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆదివాసి హక్కుల పోరాటం సమితి. గిరిజన గురుకులం బోదిని తర సంఘం నాయకులు డివిస్ వెంకన్న హుస్సేన్ నాయక్ ప్రసంగి,ధనుంజయ శ్రీనివాస్ పాల్గొన్నారు.ఈ ధర్నా పోలీసుల నిర్బంధం మధ్య జరిగింది.ముఖ్య కార్యకర్తలు పోలీసుల నిర్బంధాన్ని ఛేదించి కమిషనర్ ఆఫీసులో చొరబడి వినతి పత్రాన్ని సమర్పించారు.ఈ కార్యక్రమంలో 200 మంది కాంట్రాక్టు ఉద్యోగులను పోలీసులు అడ్డుకున్నారు.అరెస్టు చేసిన వారిని తక్షణమే విడుదల చేయాలని కిషన్ నాయక్ డిమాండ్ చేశారు

# బావి శాస్త్రవేత్తలుగా విద్యార్థులు ఎదగాలి




**-జిల్లా స్థాయి విద్యా,వైజ్ఞానిక ప్రదర్శన ప్రారంభోత్సవంలో**
**-వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి**

**హన్మకొండ ప్రతినిధి నవంబర్ 29 (తరంగాలు)** నోబెల్ పురస్కార గ్రహీత,ప్రముఖ భారతీయ శాస్త్రవేత్త సర్ సివి రామన్ లాంటి వారిని ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు భావి శాస్త్రవేత్తలుగా ఎదగాలని వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు.శుక్రవారం పాఠశాల విద్యాశాఖ హనుమకొండ జిల్లా ఆధ్వర్యంలో హనుమకొండ ప్రశాంత్ నగర్ లోని తేజస్వి పాఠశాలలో జిల్లా స్థాయి విద్యా, వైజ్ఞానిక ప్రదర్శన విద్యార్థుల అపూర్వ స్వాగతాల మధ్య కార్యక్రమం ప్రారంభమైంది ముందుగా సర్ సి వి రామన్,మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం ఆజాద్ చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేశారు.ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ హనుమకొండలోని సైన్స్ సెంటర్ ను ఆధునికరించడానికి 10 కోట్ల రూపాయలు వ్యయంతో ప్రణాళికలు రూపొందించామని పేర్కొన్నారు.త్వరలోనే వాటి పనులు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ, శాస్త్ర సాంకేతిక శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ చేతులమీదుగా ప్రారంభిస్తామన్నారు.ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథులుగా శాసనమండలి సభ్యులు అలుగుబెల్లి నర్సిరెడ్డి,పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి, వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు పాల్గొన్నారు.ఈ సందర్భంగా శాసనమండలి సభ్యులు అలుగుబెల్లి నర్సిరెడ్డి మాట్లాడుతూ శాస్త్రీయ ఆలోచనలతో విద్యార్థులు ముందుకు వెళ్లాలని



సూచించారు.సైన్స్ లేకుండా జీవితం లేదన్నారు. సైన్స్ ఫెయిర్ లలో పాల్గొన్న ప్రదర్శనలన్నింటిని టీచర్లు రాసుకొని తమ తమ పాఠశాలలో విద్యార్థులకు వివరించాలన్నారు.

**పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ...**
విద్యార్థులలో సృజనాత్మక శక్తిని పెంపొందించడానికి సైన్స్ ఫెయిర్ దోహదపడుతుందన్నారు. ప్రపంచ స్థాయిలో దేశాల మధ్య ఆర్థిక పరమైన పోటీలకన్నా శాస్త, సాంకేతిక రంగాలలోనే అతి పెద్ద పోటీ నెలకొని ఉందన్నారు.

**వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు మాట్లాడుతూ...**
మాజీ రాష్ట్రపతి,శాస్త్రవేత్త అయిన ఏపీజే అబ్దుల్ కలాం ఆశించిన విధంగా విద్యార్థులు కలలు కనాలని, ఆ కలలను సాకారం చేసుకోవడానికి కృషి చేయాలన్నారు.నిత్య జీవితంలో సైన్స్ ఫెయిర్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఇన్స్పైర్ కు గాను కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేయడం అభినందనీయం అన్నారు.

**హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య మాట్లాడుతూ...**
తమలోని సృజనాత్మక ఆలోచనలు, శాస్త్ర సాంకేతిక అంశాలను ప్రదర్శించేందుకు విద్యార్థులకు సైన్స్ ఫెయిర్ అనేది గొప్ప అవకాశం అన్నారు.ప్రతి పాఠశాలలో సైన్స్ ఫెయిర్ ప్రాక్టికల్స్ ఎక్కువగా చేస్తే విద్యార్థులకు ఆ సబ్జెక్టు అంతగా అర్థమవుతుందన్నారు .ప్రభుత్వ పాఠశాలలో పీఎం శ్రీ పథకం కింద ల్యాబ్ లను అభివృద్ధి చేశామన్నారు. అంతేగాక స్మార్ట్ టీవీలను కూడా ఏర్పాటు చేశామన్నారు. విద్యార్థులకు ఎక్కువగా ఎక్స్పరిమెంట్ వీడియోలను చూపించాలని ఉపాధ్యాయులకు సూచించామని కలెక్టర్ తెలిపారు.

**హనుమకొండ జిల్లా విద్యాశాఖ అధికారి డి. వాసంతి మాట్లాడుతూ...**
జిల్లాలో ఒక లక్ష 20 వేల మందికిపైగా విద్యార్థులు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో విద్యనభ్యసిస్తున్నారని, వీరందరికీ పాఠశాల దశ నుంచి సైన్స్ పట్ల అభిరుచి కలిగెలా అనేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు .సైన్స్ ఫెయిర్ లో నాణ్యమైన ప్రదర్శనలు రావడానికి గాను సైన్స్ టీచర్లకు ఓరియంటేషన్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. జిల్లా స్థాయి విద్యా, వైజ్ఞానిక ప్రదర్శనల ప్రదర్శనతో పాటు పేపర్ ప్రజెంటేషన్లు, సెమినార్లు, డిస్కషన్స్ లాంటివి కూడా నిర్వహిస్తున్నామన్నారు. గతంలో జాతీయ స్థాయి పోటీకి హనుమకొండ విద్యార్థులు ప్రదర్శనలు వెళ్లారని తెలిపారు.ఈ ప్రదర్శనలో 120 ఇన్స్పైర్ ఎగ్జిబిట్లు,106 జిల్లా స్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శనలు ప్రదర్శించబడ్డాయి.ఈ కార్యక్రమంలో హనుమకొండ మండల విద్యాశాఖ అధికారి విజయకుమార్,తేజస్వి పాఠశాల ప్రిన్సిపల్ చంద్రశేఖర్,మండల విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు వివిధ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

# ఆదునిక వ్యవసాయ పద్ధతులపై రైతులకు అవగాహన

**-డ్రం సీడర్,వెదజల్లుట వ్యవసాయానికి శ్రేయస్కరం**
**-మండల వ్యవసాయ అధికారిణి రామడుగు వాణి**





**పాలేరు ఆర్సీ,29నవంబర్,తరంగాలు:** .ఆధునిక వ్యవసాయ పద్ధతులపై మండల వ్యవసాయ అధికారిణి రామడుగు వాణి రైతులకు అవగాహన కల్పించారు.శుక్రవారం కూసుమంచి మండలం ఈశ్వరమాదారం రెవెన్యూ మద్దివారిగూడెం గ్రామంలో గుగులోతు రవీందర్ నాయక్ అనే రైతు వ్యవసాయ క్షేత్రంలో డ్రం సీడర్,బాణోత్ నందా అనే రైతు వ్యవసాయ క్షేత్రంలో నేరుగా వరి వెదజల్లే పద్ధతిని మండల వ్యవసాయ అధికారిణి రామడుగు వాణి సందర్శించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ యాసంగిలో నేరుగా విత్తే పద్ధతులైన వెదజల్లడం,డ్రం సీడర్ లాగడం,సీడ్ కం ఫర్టి డ్రిల్లు పద్ధతులను అవలంబించడం శ్రేయస్కరిమని సూచించారు.ఈ పద్ధతుల ద్వారా విత్తనాలపై పెట్టే ఖర్చు సగానికి సగం తగ్గడంతో పాటు నాటుపెట్టేందుకు కూలీల ఖర్చు కూడా తగ్గుతుందని సుమారు ఎకరానికి రూపాయలు 7000 నుండి 8000 వరకు ఆదా చేయవచ్చని అంతేకాకుండా నాటు పెట్టే విధానం లేనందువలన పంట కాలం 10 నుండి 15 రోజులు ముందుగా వస్తుందని,కూలీల కొరత సమస్యను కూడా అధిగమించవచ్చని తెలిపారు.కావున అధిక సంఖ్యలో రైతులందరూ సులువైన ఈ పద్ధతులను అవలంబించి తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడిని సాధించవచ్చు అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఏఈఓ రవీందర్,రైతులు,తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదు

**-గురుకుల పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి**






**పాలకుర్తి,29నవంబర్,(తరంగాలు ):** విద్యార్థుల విషయంలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని, విద్యార్థుల సమస్యలపై సంబంధిత అధికారులు తమ దృష్టికి తీసుకురావాలని పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి అన్నారు.శుక్రవారం పాలకుర్తి మండల కేంద్రంలోని సోషల్ వెల్ఫేర్ పాఠశాల వసతి గృహాన్ని ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ తనిఖీల్లో భాగంగా హాస్టల్ లోని తరగతి గదుల నిర్వహణ,త్రాగునీటి సౌకర్యం,విద్యార్థులకు అందుతున్న భోజన నాణ్యత గురించి సిబ్బందిని అడిగి తెలుసుకొని,పాఠశాలలోని సదుపాయాలు, చెత్త,మరుగుదొడ్ల నిర్వహణ,సిజనల్ జ్వరాలు, తీసుకోవలసిన జాగ్రత్తల పై గురించి, ఉపాధ్యాయులను అడిగి తెలుసుకుని విద్యార్థులతో ఆత్మీయంగా మాట్లాడి వారి సమస్యలను పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి తెలుసుకున్నారు.అనంతరం ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు.ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూసుకోవాలని,విద్యార్థులతో మాట్లాడుతూ వారి సమస్యలు అడిగి తెలుసుకున్నానని తెలిపారు.సీజనల్ జ్వరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని,ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రతను పాటించాలన్నారు,తెలంగాణ ప్రజా ప్రభుత్వం వసతి గృహాలకు అధిక ప్రాధాన్యిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు,పాఠశాల యాజమాన్యం,స్థానిక ప్రజలు తదితరులు ఉన్నారు.

## ఇల్లంద సర్కారు బడికి సీసీ కెమెరాల ఏర్పాటు

**వాక్ ఫౌండేషన్ ద్వారా అందజేసిన డాక్టర్ వన్నాల వెంకటరమణ**





**వర్ధన్నపేట,29నవంబర్,(తరంగాలు ):**
వాక్ ఫౌండేషన్ ద్వారా ఇల్లంద సర్కారు బడికి సీసీ కెమెరాలను డాక్టర్ వన్నాల వెంకటరమణ ఏర్పాటు చేపించారు. వర్ధన్నపేట మండలంలోని ఇల్లంద గ్రామ ప్రభుత్వ పాఠశాలలో వర్ధన్నపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు వన్నాల శ్రీరాములు కుమారులు డాక్టర్ వన్నాల వెంకటరమణ ఇల్లంద సర్కారు బడి వజ్రోత్సవ వేడుకల కమిటీ అభ్యర్ధన మేరకు వాక్ ఫౌండేషన్ ద్వారా పాఠశాలకు సీసీ కెమెరాలను ఏర్పాటుకు సహకారం అందించారు.ఈ సందర్భంగా డాక్టర్ వన్నాల వెంకటరమణ మాట్లాడుతూ పాఠశాలకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం ద్వారా పేద విద్యార్థులకు సేవ చేసే అవకాశం కలిగిందని వారన్నారు.ప్రభుత్వ పాఠశాలలోని ఉపాధ్యాయులు మంచి శిక్షణ కలిగి అనేక పోటీ పరీక్షలను ఎదుర్కొని ఉపాధ్యాయ వృత్తిని చేపడుతున్నారని వారి ద్వారా జ్ఞానాన్ని పొంది మీ భవిష్యత్తును మార్చుకోవాలని,నేటి బాలలే రేపటి పౌరులని దేశం యొక్క భవిష్యత్తు ఈ భావిభారత పౌరులపైనే ఆధారపడి ఉంటుందని మీరే దేశానికి పునాదులని విద్యార్థులను చైతన్యపరిచారు.పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు పరీక్ష సమయంలో అవసరమగు సామాగ్రిని ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు.పాఠశాలలో సిసి కెమెరాలను ఏర్పాటు చేసినందుకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం,విద్యార్థిని,విద్యార్థులు సంతోషాన్ని వ్యక్తం చేశారు.వాక్ ఫౌండేషన్ నిర్వహిస్తున్న వివిధ సేవా కార్యక్రమాలలో ఒకటైన వృద్ధులు,వికలాంగులు,నిరుపేదలైన వితంతువులకు ఒక్కొక్కరికి 10 కిలోల సన్న బియ్యాన్ని ప్రతినెల అందిస్తూ పేదలకు అండగా నిలుస్తున్నారని ఈ చుట్టుపక్కల గ్రామాలైన ఇల్లంద కట్ర్యాల,నల్లబెల్లి,వర్ధన్నపేట,రాయపర్తి మండలంలోని ఊకల్లు గ్రామాలలో సుమారు 600 ల మంది పేదలకు ప్రతినెల ఒక్కొక్కరికి 10 కిలోల బియ్యాన్ని అందిస్తున్నారని తెలిపారు.అలాగే అనేక ధార్మిక కార్యక్రమాలకు దాతృత్వాన్ని చాటుకుంటారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయ, ఉపాధ్యాయ బృందం,సర్కారు బడి వజ్రోత్సవ వేడుకల కమిటీ సభ్యులు కార్యక్రమంలో పాఠశాల వజ్రోత్సవ కమిటీ నుండి ఎద్దు సత్యనారాయణ, రాయపురపు కుమారస్వామి,పెంచికల కుమారస్వామి,పోషాల వెంకన్న,నాంపల్లి యాకయ్య,గుంటి కుమారస్వామి,ఊట్ల పెద్దిరెడ్డి, అనవాస ప్రేమ్ ప్రసాద్,బొల్లం కుమారస్వామి, సంజీవ,జోగుల సంపత్,అనిల్,మహారాజ్, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కప్ ను విజయవంతంగా నిర్వహించాలి


**-జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**



**వరంగల్ : 29 నవంబర్ (తరంగాలు):**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సీఎం కప్ 2024 ను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు.శుక్రవారం జిల్లా కలెక్టరేట్ చాంబర్స్ లో సీఎం కప్-2024 నిర్వహణపై అధికారులతో సన్నాహక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కప్ ను గ్రామ, మండల, జిల్లా స్థాయిలలో వివిధ కమిటీల ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు తెలిపారు.వచ్చే నెల (డిసెంబర్) 7, 8 వ తేదీల్లో గ్రామస్థాయిలో, 10 నుండి 12వ తేదీ వరకు మండలాల్లో, డిసెంబర్ 16 నుండి 21వ తేదీ వరకు జిల్లాస్థాయిలో వాలీబాల్, యోగ, అథ్లెటిక్స్, పేరా గేమ్స్, ఖో ఖో, ఫుట్బాల్, బ్యాడ్మింటన్, రెజ్లింగ్, హ్యాండ్ బాల్, సైక్లింగ్, టేబుల్ టెన్నిస్, లాండ్ టెన్నిస్, వెయిట్ లిఫ్టింగ్, పవర్ లిఫ్టింగ్, ఆర్చేరి, చెస్, జూడో, బేస్బాల్, నెట్ బాల్, సాఫ్ట్ బాల్, జిమ్నాస్టిక్స్ , కరాటే , టైక్వాండో, హాకీ, బాక్సింగ్, కిక్ బాక్సింగ్, బాస్కెట్బాల్, స్విమ్మింగ్, షూటింగ్, స్క్వాష్, బిలియర్స్, షూటింగ్ తదితర క్రీడల్లో షెడ్యూల్ ప్రకారం క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ప్రజాప్రతినిధులను భాగ్య స్వాములు చేయాలని, నిష్పక్షపాతంగా ప్రతిభావంతులైన క్రీడాకారులను ఎంపిక చేసి రాష్ట్రంలో వరంగల్ జిల్లాను అగ్రగామిగా నిలిచేలా చూడాలన్నారు.వరంగల్ లోని ఓ సిటీ స్టేడియం, చింతల్ మైదానంలో, దేశాయిపేట లోని సీకేఎం కళాశాల మైదానం తదితర ప్రాంతాల్లో క్రీడా పోటీలు నిర్వహిస్తున్న నేపథ్యంలో సంబంధిత శాఖల అధికారులు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో డీసీపీ రవీందర్, డి ఎం హెచ్ ఓ సాంబశివరావు, డి వై ఎస్ ఓ సత్యవాణి, డిపిఓ కల్పన, ఉప కమిషనర్ కృష్ణారెడ్డి, సి ఎం హెచ్ ఓ డాక్టర్ రాజిరెడ్డి, జడ్పీ సీఈవో రామిరెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాస్ సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ 432 హామీలతో మోసపోయి
# మంచి ప్రభుత్వాన్ని పోగొట్టుకున్నం





- -ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన ఏ ఒక్క హామీని కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చలేదు
- -కాంగ్రెస్ పాలనలో బంగారు తెలంగాణ సంక్షోభంలో కూరుకుపోయింది
- -ఈ ప్రభుత్వ పాలన చూసి ఇక జాతీయ పార్టీలకు ప్రజలు ఓట్లేసే పరిస్థితి కనిపించడం లేదు
- -హైదరాబాద్ నగరాన్ని,ఐటిని కేటీఆర్ గొప్పగా అభివృద్ధి చేశారు
- -వైద్య రంగాన్ని హరీష్ రావు ప్రజలకు మరింత చేరువ చేశారు
- -కేసీఆర్ కారణజన్ముడు,ఆయన ఉద్యమాన్ని చేపట్టకుంటే తెలంగాణ ఏర్పడేది కాదు
- -లగచర్లలో భూసేకరణను విరమించుకోవడం కేటీఆర్ కృషి వల్లే జరిగింది
- -వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ ఘన విజయం తథ్యం
- -తెలంగాణ ఉద్యమ చరిత్రను నేటి తరానికి వివరించేందుకే దీక్షా దివస్
- -రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర



**కొత్తగూడెం,29నవంబర్(తరంగాలు ):**
కొత్తగూడెం తెలంగాణ భవన్ లో దీక్షా దివస్ ఇంఛార్జి ఎంపీ రవిచంద్ర నాయకత్వంలో విజయవంతం అయ్యింది.కాంగ్రెస్ తన ఎన్నికల మేనిఫెస్టోలో అలవికాని 432 హామీలివ్వడంతో ప్రజలు మోసపోయి మంచి ప్రభుత్వాన్ని పోగొట్టుకున్నారని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర అన్నారు. కాంగ్రెస్ ఏడాది ప్రభుత్వాన్ని, కేసీఆర్ సుపరిపాలనను పోల్చుకుంటూ ప్రజలిప్పుడు బాధపడుతున్నారన్నారు దీక్షాదివస్ సందర్భంగా ఇంఛార్జిగా నియమితులైన ఎంపీ రవిచంద్ర కొత్తగూడెం తెలంగాణ భవన్ లో జరిగిన సభలో ఉత్తేజిత ప్రసంగం చేశారు.ఈ సభకు సుమారు 5వేల మంది హాజరయ్యారు. విజయవంతమైంది. గులాబీ శ్రేణులంతా కలిసి ఆత్మీయ విందు ఆరగించారు.సభలో ఎంపీ వద్దిరాజు మాట్లాడుతూ ప్రజలకిచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా వైఫల్యం చెందిందని నిశితంగా దుయ్యబట్టారు.కేసీఆర్ చావు నోట్లో తలపెట్టి ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించి ప్రజల 69 ఏండ్ల ఆకాంక్షను నెరవేర్చారని,ఉద్యమాన్ని ఆయన చేపట్టకుంటే తెలంగాణ ఏర్పాటు జరిగి ఉండేది కాదన్నారు.బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కారణజన్ముడు అని,తాను సాధించి పెట్టిన తెలంగాణకు పదేళ్ల సారథ్యం వహించి అన్ని రంగాలలో గొప్పగా అభివృద్ధి చేశారని ఎంపీ రవిచంద్ర వివరించారు.రాష్ట్రాన్ని కేసీఆర్ బంగారుమయంగా తీర్చిదిద్దితే కాంగ్రెస్ ఏడాది పాలనలో సంక్షోభంలో కూరుకుపోయిందని ఎంపీ రవిచంద్ర ఆవేదన వ్యక్తంచేశారు.కేసీఆర్ సుపరిపాలనను రేవంత్ రెడ్డి ఏడాది ప్రభుత్వాన్ని చూసిన ప్రజలు ఇక భవిష్యత్తులో జాతీయ పార్టీలకు ఓట్లేసే పరిస్థితి కనిపించడం లేదని ఎంపీ వద్దిరాజు అభిప్రాయపడ్డారు.హైదరాబాద్ నగరాన్ని, ఐటీ రంగాన్ని కేటీఆర్ గొప్పగా అభివృద్ధి చేశారని, వైద్యారోగ్య రంగాన్ని హరీష్ రావు మరింత మెరుగుపర్చారని ఎంపీ రవిచంద్ర వివరించారు. వచ్చే ఎన్నికలలో అసెంబ్లీ సీట్ల సంఖ్య పెరగడమే కాక,మహిళా,బీసీ రిజర్వేషన్లు కూడా అమలు కానున్నాయని,మన అక్కాచెల్లెళ్లు 51మంది ఎమ్మెల్యేలవుతారన్నారు.ఇక ముందు రానున్న అన్ని ఎన్నికలలో బీఆర్ఎస్ ఘన విజయం సాధించడం తథ్యమని ఎంపీ వద్దిరాజు ధీమాగా చెప్పారు.ఈ కార్యక్రమానికి ఇంఛార్జిగా,ముఖ్య అతిథిగా హాజరైన ఎంపీ రవిచంద్రతో పలువురు నాయకులు, కార్యకర్తలు,అభిమానులు ఫోటోలు దిగారు,సభ విజయవంతం కావడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ పరస్పరం అభినందనలు తెలుపుకున్నారు.

# కేసీఆర్ వల్లే తెలంగాణ సాధ్యమైంది





**-పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి**

**హనుమకొండ,29నవంబర్,(తరంగాలు ):**
కేసీఆర్ వల్లే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సాధ్యమైందని పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి అన్నారు. శుక్రవారం దీక్ష దివస్ సందర్భంగా హనుమకొండ జిల్లా పార్టీ కార్యాలయంలో,వరంగల్ పట్టణంలోని నాని గార్డెన్స్ లో జరిగిన కార్యక్రమాల్లో పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి పాల్గొన్నారు.మొదటగా అమరవీరుల స్థూపానికి నివాళులు అర్పించి,తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేశారు.ఈ సందర్భంగా చల్లా ధర్మారెడ్డి గారు మాట్లాడుతూ దీక్షా దివస్ అనేది ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం మలిదశ తెలంగాణ ఉద్యమంలో భాగం అని అన్నారు.తెలంగాణ రాష్ట్ర సాధనే ధ్యేయంగా ఏర్పాటైన తెలంగాణ రాష్ట్ర సమతి స్థాపకుడు కేసిఆర్ మలిదశ తెలంగాణ ఉద్యమానికి తెరలేపారని గుర్తు చేశారు.ఇదే తేదీన 2009లో తెలంగాణ వచ్చుడో– కేసీఆర్ సచ్చుడో అనే నినాదంతో తెలంగాణ రాష్ట్ర సమితి అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నిరవధిక నిరాహార దీక్ష ప్రారంభించిన రోజు అని తెలిపారు.సిద్ధిపేట దగ్గర రంగధాంపల్లిలో ఏర్పాటు చేసిన దీక్షా స్థలం వద్దకి బయల్దేరిన కేసీఆర్ వాహనాన్ని కరీంనగర్ మానేరు బ్రిడ్జ్ సమీపంలో పోలీసు బలగాలు,రిజర్వ్ పోలీస్ బెటాలియన్లు చుట్టుముట్టి అడ్డుకున్నారని,కేసీఆర్ ని వాహనం నుంచి బలవంతంగా దించివేయడంతో రోడ్డుమీదే ధర్నా చేస్తుండడంతో ఖమ్మం జైలుకు తరలించారని చెప్పారు.ఆ జైలులోనే తన దీక్షను ప్రారంభించారని
ఆ దీక్ష.. ప్రత్యేక రాష్ట్ర ఉద్యమ గతిని మార్చేసింది ఊరూవాడను ఏకం చేసింది,నాలుగున్నర కోట్ల గొంతుకలు ఒక్కటయ్యేలా చేసింది..మలిదశ ఉద్యమం ఉవ్వెత్తున ఎగసిపడేలా చేసింది.. తెలంగాణ ఆకాంక్షను ఢిల్లీకి ఎలుగెత్తేలా చేసింది.తెలంగాణ రాష్ట్ర సాధనకు పునాది పడిందని తెలిపారు.2009 డిసెంబరు 9న తెలంగాణ రాష్ట్రం ఇస్తున్నట్లుగా ప్రకటన వెలువడిన తరువాత తన 11 రోజుల దీక్షను విరమించిన కేసీఆర్,ఈ నిరాహారదీక్ష యావత్ భారత రాజకీయ వ్యవస్థను కుదిపివేసి తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వమే ప్రకటించేలా చేసింది. దశాబ్దాల తెలంగాణ ప్రజల చిరకాల వాంఛ నెరవేర్చేలా చేసింది.తెలంగాణ సాధనలో కేసీఆర్ చేసిన ఆమరణ దీక్ష మైలురాయిగా నిలిచింది. నవంబర్ 29 తేదీని తెలంగాణ ప్రజలు మరిచిపోలేని రోజు,కేసీఆర్ తెలంగాణ రాష్ట్రానికి తొలి ముఖ్యమంత్రి అయ్యాక తెలంగాణ రాష్ట్ర అభివృద్ధే లక్ష్యంగా..రాష్ట్ర ప్రజల సంక్షేమమే ధ్యేయంగా సుపరిపాలన కొనసాగించారు.దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాలు అమలు చేసి పారదర్శకంగా ప్రజలకు చేరవేశారని తెలిపారు.తెలంగాణ రాష్ట్రాన్ని ప్రపంచ దేశాలకు తెలిసేలా చేసిన ఘనత ఆయనది.తెలంగాణ రాష్ట్రాన్ని దేశానికే ఆదర్శంగా..దిక్సూచిలా మార్చిన మహనీయుడు కేసీఆర్ అని కొనియాడారు.బీడు బారిన భూములను కాళేశ్వరం ప్రాజెక్ట్ ద్వారా గోదావరి నీళ్లతో పచ్చని పంటపొలాలుగా మార్చిన అపర భగీరథుడు కేసీఆర్ అని అన్నారు.మిషన్ కాకతీయ గొలుసుకట్టు చెరువులకు పునర్జీవం పోశారు.మిషన్ భగీరథతో ఇంటింటికీ గోదావరి జలాలు అందించి తాగునీటి కష్టాలకు శాశ్వత పరిష్కారం చూపారు.కేసీఆర్ తెలంగాణ తేవడం వల్లే నేడు రేవంత్ రెడ్డి సిఎం అయ్యారు.రేవంత్ రెడ్డి కేసీఆర్ ఫోటోకి పొద్దున లేవగానే రోజు దండం పెట్టి బయటికి వెళ్లాలి.నాడు బలివత సోనియా అన్న నువ్వు..నేడు ఆమె కాళ్ళు కడిగి నెత్తిన నీళ్ళు చల్లుకోవాలనడానికి సిగ్గుండాలి.ఈ మాట ప్రజల్లోకి వచ్చి చెప్పు అప్పుడు తెలుస్తది.ఆరు గ్యారెంటీలు అమలుచెయ్యలేక,ప్రజలకు సమాధానం చెప్పలేక డైవర్షన్ రాజకీయాలు చేస్తున్నాడు రేవంత్ రెడ్డి.తన స్వంత నియోజకవర్గంలో తిరగలేని స్థితిలో రేవంత్ రెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు,జిల్లా ఇంచార్జిలు ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి,ఎమ్మెల్సీ వాణిదేవి,జిల్లా పార్టీ అధ్యక్షులు,మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ కుమార్,మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య, నన్నపనేని నరేందర్,పెద్ది సుదర్శన్ రెడ్డి,రాష్ట్ర, జిల్లా నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర కుటుంబ సర్వే వివరాల నమోదు వేగవంతం చేయాలి





-జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

**వరంగల్, 29 నవంబర్(తరంగాలు):** సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే వివరాలను చేసే ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశించారు. శుక్రవారం వరంగల్ జిల్లా బొల్లి కుంట వాగ్దేవి కళాశాలలో, వరంగల్ మహానగర పాలక సంస్థ ఆవరణలో గల మెప్మా భవనంలో కొనసాగుతున్న ఆన్లైన్ నమోదు ప్రక్రియను కలెక్టర్ పరిశీలించి సమర్థవంతంగా నిర్వహించుటకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వివరాలను పారదర్శకంగా నమోదు చేయాలని,ఆన్లైన్లో నమోదు చేసే సమయంలో తప్పులు లేకుండా దరఖాస్తులలోని వివరాలను క్షుణ్ణంగా ఒకటికి రెండుసార్లు సరిచూసుకొని నమోదు చేయాలని ఆపరేటర్లను సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని ఎంపీడీవో



కార్యాలయాల్లో ఆయా మండలానికి సంబంధించిన కుటుంబ సర్వే వివరాలు నమోదు చేయడంతో పాటు నర్సంపేట, వర్ధన్నపేట మున్సిపల్ కార్యాలయాల్లో, మహానగర పాలక సంస్థ పరిధిలోని వరంగల్ జిల్లాకు సంబంధించిన వివరాలను బొల్లి కుంటలోని వాగ్దేవి కళాశాల, జి డబ్ల్యు ఎం సి లోని మెప్మా భవనం, ఏనుమాముల మార్కెట్ యార్డ్ భవన ప్రాంతాలలో నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈవో రామిరెడ్డి, ముఖ్య ప్రణాళిక అధికారి గోవింద రాజన్ , ఉప కమిషనర్ కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బెల్టు షాపులపై చర్యలు తీసుకోవాలి

-ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ కు ఫిర్యాదు

-వినతి పత్రం అందజేసిన పాలేరు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు భూక్య సురేష్ నాయక్






**పాలేరు ఆర్సీ,29నవంబర్,తరంగాలు:** విచ్చలవిడిగా మద్యం అమ్మకాలు కొనసాగిస్తున్న బెల్ట్ షాప్ లపై చర్యలు తీసుకోవాలని పాలేరు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు భూక్య సురేష్ నాయక్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారులను కోరారు.పాలేరు,ఖమ్మం రూరల్, తిరుమలయపాలెం, కూసుమంచి మండలాలలో ప్రతి ఊరిలో ప్రతి బజార్ కి ఐదు నుండి పది బెల్టు షాపులు విచ్చలవిడిగా నిర్వహిస్తూ ప్రజలు పడుతున్న ఇక్కట్లపై పాలేరు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు భూక్య సురేష్ నాయక్ శుక్రవారం ఎక్సైజ్ సూపరింటెండెంట్ కు వినతి పత్రాన్ని అందజేశారు. పాలేరు నియోజకవర్గంలో తిరుమలాయపాలెం, కూసుమంచి.రూరల్ మండలాలలో నిబంధనలకు విరుద్ధంగా గవర్నమెంట్ స్కూల్ పక్కనే బెల్టు షాపులు నిర్వహిస్తూ తొమ్మిది,పదవ తరగతి పిల్లల పై పెను ప్రభావం చూపుతుందన్నారు.చదువుకునే ఆడ పిల్లల పై మందుబాబులు తప్ప తాగి న్యూసెన్స్ చేస్తున్నారని వాపోయారు.రాత్రి ఒంటి గంట వరకు బెల్టు షాపులలో మందుబాబులు చిందులు వేస్తూ, గొడవలు పడుతూ చుట్టు పక్కల వారిని నిద్ర పోనివ్వకుండా చేస్తున్నారని అన్నారు. అనధికారికంగా రాత్రి సమయం దాటాక కూడా సిట్టింగ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఈ నేపథ్యంలో ఫుల్లుగా మద్యం సేవించిన మందుబాబులు ఖమ్మం నగరంలో పలు షాపింగ్ మాల్ లలో పని చేస్తూ రాత్రిపూట మహిళలు ఆటో దిగి ఇంటికి వెళు తుండగా లైంగికంగా అల్లరి పెడుతున్నట్లు ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. అలాగే ఉదయం బడికి,కళాశాలకు వెళ్లే విద్యార్థులకు సైతం ఇటువంటి అనుభవాలే ఎదురైతున్నాయని అన్నారు.రహదారి పక్కనే పలు బెల్టు షాపులు ఉండటంతో పెద్ద ఎత్తున ఉర్లల్లో న్యూసెన్స్ అవుతుందన్నారు.ప్రధానంగా మందుబాబులు తప్ప తాగి వాహనాలు రోడ్డు పై సైలెన్సర్లు బాగా సౌండ్ వచ్చేవిధంగా పెడుతుండడంతో సమస్య మరింత తీవ్రతరంగా ఉందన్నారు.గత వారం క్రితమే ఎక్సైజ్ అధికారులు రైడ్ చేసి ఉన్న మందుని సీజ్ చేసి ఇంకోసారి అమ్మొద్దని చెప్పినా వారు యదేచ్చగా ఇరవై నాలుగు గంటలు మందు అమ్ముతూ హైస్కూల్ విద్యార్థులకు,చుట్టు పక్కల వారిని భయభ్రాంతులకు గురి చేస్తున్నారని అన్నారు. స్కూల్ కి దగ్గరలో ఉన్న పలు బెల్టు షాపులను తక్షణమే కాలి చేయించి వారి పై చట్టరీత్య తగు చర్యలు తీసుకోవాలని ప్రజల పక్షాన,విద్యార్థిని విద్యార్థుల పక్షాన కోరారు.బెల్టు షాపులు వల్ల పలు కుటుంబాలు రోడ్డున పడిన దాఖలాలు చాలానే ఉన్నాయి.ఈ పరిస్థితులపై తక్షణమే చర్యలు తీసుకుని ప్రజలకు మరియు విద్యార్థీనివిద్యార్థులకు ఉపశమనం కలిగించాలని విజ్ఞప్తి చేశారు.వారితో పాటు కాంగ్రెస్ నాయకులు శేష్ రెడ్డి,కోటేశ్,నజీర్, కిరణ్,మధు,నరేష్,పవన్,తదితరులు పాల్గొన్నారు.

# టిపిసిసి అధ్యక్షుడి పై చేసిన ఆరోపణలను ఖండించిన

-ఏఐసిసి సభ్యులు,టిపిసిసి సెక్రటరీ

-బొద్దిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి



**హన్మకొండ ప్రతినిధి నవంబర్ 29 (తరంగాలు)** బిఆర్‌యస్ రాష్ట్రంలో అధికారం కోల్పోయి, నిజామాబాద్ నియోజకవర్గంలో ఓడిపోయిన టిఆర్ఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు,మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ పై మతిలేని చౌకబారు మాటలు మాట్లాడుతున్నారని నిరాధారణమైన ఆరోపణలు చేయడం మంచిదికాదని బట్టకాల్చి మీద వేసే పద్దతులు మానుకోవాలని ఏఐసిసి సభ్యులు,టిపిసిసి సెక్రటరీ బొద్దిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి తీవ్రంగా హెచ్చరించారు.మంచి మనుసున్న మహారాజు,సౌమ్యుడు,నీతి నిజాయితీకి నిభద్దతకు నిలువెత్తు అద్దంలాంటి బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు.అతని జీవితం తెరిచిన పుస్తకం లాంటిదని మేము గత 40 సంవత్సరాల నుండి కలసి మెలసి పార్టీలో పనిచేశాం కాబట్టి మహేష్ కుమార్ క్రమశిక్షణ,కాంగ్రేస్ పార్టీ అభివృద్ది కోసం,ప్రజల పక్షాణ వారి పోరాట పనితీరు గురించి మాకు తెలుసు అని కార్యకర్తలకు అండగా ఉంటూ ఎదిగిన కొద్ది ఒదగమనే పద్దతిలో పనిచేసే అధ్యక్షుడని బొద్దిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి కొనియాడారు.మహాసముద్ర లాంటి కాంగ్రెస్ పార్టీ లో ఒక యన్‌యస్‌యుఐ విధ్యార్థిగా సామాన్య కార్యకర్త స్థాయి నుండి పనిచేసి అంచలంచలుగా ఎదిగిన యువ నాయకుడు బొమ్మ మహేష్‌కుమార్‌గౌడ్ అని,బడుగు బలహీనవర్గానికి చెందిన అతను టిపిసిసి అధ్యక్షుడిగా నిజామాబాద్ నుండి ఎదిగితే ఓర్వలేక జలసితో అక్కస్సుతో బలుపుతో పూర్తి నిరాధారణమైన ఆరోపణలు చేయడం మంచిది కాదని జీవన్ రెడ్డిని హెచ్చరించారు.టిపిసిసి అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్ పై పసలేని నిరాదార ఆరోపణల ద్వారా వారి అధి నాయకుని దృష్టిలో పడాలనే తాపత్రయంతో ఆరోపణలు చేయడం జీవన్ రెడ్డికి పరిపాటి గా మారింది.కెసిఆర్ కు కాపలా కుక్కలా ఉంటూ బాంచన్‌గిరి చేస్తూ,అలాగే బిఆర్ఎస్ కళక్కకు అటెండర్‌గా సర్వ స్వపర్యాలు చేస్తూ సిగ్గులేని నీచ రాజకీయ నాయకుడిగా భూకబ్జదారుడిగా నిజామాబాద్ లో సుపరిచితుడు అని ఆయన చేసిన నిరాధారణమైన ఆరోపణలు పట్టించుకోనవసరం లేదన్నారు. బలహీనవర్గ గౌడ సామాజిక వర్గం నుండి అంచలంచెలుగా తెలంగాణ లో ఎదిగి టిపిసిసి అధ్యక్షుడి హెూదాలో ఉంటే చూసి ఓర్వలేక నిరాధారణమైన ఆరోపణలు జీవన్‌రెడ్డి చేస్తే మాలాంటి కరడుగట్టిన కాంగ్రేస్ వారలము చూస్తూ ఊరుకోమని అన్నారు.టిపిసిసి అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ పై మరోసారి ఎవరైన నోరు జారితే తగిన గుణపాఠం తప్పదని బొద్దిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి హెచ్చరించారు.

# భక్తిశ్రద్ధలతో మాస శివరాత్రి వేడుకలు



**యాచారం తరంగాలు:** మాస శివరాత్రి కార్తీక వన భోజనాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. యాచారం మండలం కొత్తపల్లి , తక్కలపల్లి గుట్టపై ... గల శ్రీ గోదాదేవి పద్మావతి సమేత వెంకటేశ్వర స్వామి దేవాలయం లో మాస శివరాత్రి సందర్భంగా దేవాలయ కమిటీ సభ్యులు రుద్రా హెూమం ,రుద్రాభిషేకం, మరియు సత్యనారాయణ స్వామి వ్రతాలు , మరకత శివ లింగంకు అభిషేకం , వెంకటేశ్వర స్వామి నందీశ్వర స్వామి ప్రత్యేక పూజలు వేదపండితులు ప్రకాష్ శర్మ , ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని సోమా మధు గుప్త మాధవి వారు కార్తీక వన భోజనాలు పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో కట్టెగమ్ముల వెంకట్ రెడ్డి , నారాయణరెడ్డి , మరియు సోమా మధు గుప్త , సాయిరాం గుప్త, B. చక్రం చారి , M. వెంకట్ రెడ్డి , M. నరేందర్ రెడ్డి , దేంది మాధవరెడ్డి, కీర్తిశేషులు గోలి తిరుపతియ్య కుమారులు , మరియు PRG ఫౌండేషన్ అధ్యక్షులు ప్రొద్దుటూరి రవిందర్ గుప్త , సురేందర్ గుప్త, మహిళలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ ఐ టి వరంగల్ లో 22వ స్నాతకోత్సవం

**హన్మకొండ ప్రతినిధి నవంబర్ 29 (తరంగాలు)** నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ వరంగల్ లో 22వ స్నాతకోత్సవాన్ని 30 నవంబర్ 2024న ఉదయం 10:00 గంటలకు ఎన్ ఐ టి వరంగల్ లోని అంబేద్కర్ లెర్నింగ్ సెంటర్లో జరుగుతుంది.డాక్టర్ సమీర్ వి కామత్ సెక్రటరీ డైరెక్టరేట్ ఆఫ్ డిఫెన్స్ (ఆర్ అండ్ బి) చైర్మన్,డి ఆర్ డి ఓ 22వ కాన్వకేషన్ కు ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. ఏ ఎల్ సి అండ్ ఆడిటోరియంలో కాన్వకేషన్ నిర్వహించబడుతుంది.ముఖ్య అతిథి,డైరెక్టర్,చైర్పర్సన్,బోర్డు సభ్యులు,రిజిస్ట్రార్, ఇన్స్టిట్యూట్ సెనేటర్లతో కూడిన అకడమిక్ ప్రొసెషన్ ఈ కార్యక్రమంలో పాల్గొంటారు.డాక్టర్ కామత్ డి ఆర్ డి ఓ లో అపారమైన అనుభవం ఉన్న ప్రతిభావంతుడైన శాస్త్రవేత్త. అధునాతన లైట్ వెయిట్ టార్పెడో, యాంటీ-టార్పెడో డెకోయ్ సిస్టమ్స్, అటానమస్ అండర్ వాటర్ వెహికల్స్,ఓడల కోసం అధునాతన హల్ మౌంటెడ్,టోవ్డ్ అర్రే సోనార్లు,జలాంతర్గాముల కోసం ఇంధన కణాల ఆధారిత ఎయిర్ ఇండిపెండెంట్ ప్రొపల్షన్ సిస్టమ్స్ వంటి నావికా వ్యవస్థల అభివృద్ధికి తను నాయకత్వం వహించారు. తన అంతర్దృష్టులు,అనుభవాలు మా గ్రాడ్యుయేండ్లకు అమూల్యమైన మార్గదర్శకత్వాన్ని అందిస్తాయి.తరువాతి తరం నాయకులు, ఆలోచనాపరులకు స్ఫూర్తినిచ్చే ప్రేరణ జ్ఞానానికి మూలంగా ఉంటాయని పేర్కొన్నారు.ఈ కాన్వొకేషన్లో మొత్తం 1875 అభ్యర్థులకు డిగ్రీలు ప్రదానం చేస్తారు. వీరిలో 147 మంది పి హెచ్ డి, 539 మంది ఎం టెక్, 154 మంది ఎం ఎస్సి, 22 మంది ఎం బి ఎ 55 మంది ఎం సి ఎ డిగ్రీ గ్రహీతలు, 949 మంది బి టెక్ డిగ్రీ అవార్డు గ్రహీతలు,జాతీయ విద్యా విధానానికి (ఎన్ ఈ పి) అనుగుణంగా నిష్క్రమణ విధానంలో మరో 9 డిగ్రీలు ఉన్నారు అని తెలిపారు.ఇంజినీరింగ్ లోని ప్రతి బ్రాంచ్ లో, బి.టెక్ క్లాస్లో టాపర్ కు రోల్ ఆఫ్ హానర్ గోల్డ్ మెడల్,మొత్తం టాపర్ కు ఇన్స్టిట్యూట్ గోల్డ్ మెడల్ ప్రదానం చేస్తారు.ఈ సంవత్సరం కాన్వొకేషన్లో ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ కు చెందిన మంజిమా కర్మాకర్ ఇన్స్టిట్యూట్ గోల్డ్ మెడల్ అందుకోనున్నారు. మొదటిసారి,ఈ సంవత్సరం ఎక్సలెన్స్ అవార్డులు పి జీ టాపర్,ఉత్తమ పి హెచ్ డీ థీసిసు ఇవ్వబడ్డాయి.మనీషా వర్షినీ, ఎంసిఏ, అన్ని పి జీ ప్రోగ్రామ్ లలో టాపర్ గా నిలిచి బంగారు పతకాన్ని అందుకుంటారు. అరుణ్ కుమార్, కెమిస్ట్రీ, ఉత్తమ పీహెచ్ఎ థీసిసికి రోల్ ఆఫ్ ఆనర్ను అందుకుంటారు. ఎన్ఐటీ వరంగల్ డైరెక్టర్ ప్రొఫెసర్ సుబుధి సమక్షంలో ముఖ్య అతిథిగా డాక్టర్ కామత్ నూతనంగా నిర్మించిన హెల్త్ సెంటర్ను ప్రారంభించడం గమనార్హం.







**రోల్ ఆఫ్ హానర్ గోల్డ్ మెడల్ విజేతలు:**

జగ్యసి నవీన్ కమలేష్, సివిల్ ఇంజనీరింగ్, మంజిమా కర్మాకర్ ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్, అనిమేష్ కుమార్ మెకానికల్ ఇంజనీరింగ్, కోడూరు శ్రీ చరణ్ రెడ్డి, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్, యల్లా ప్రతీక్, మెటలర్జికల్ అండ్ మెటీరియల్స్ ఇంజనీరింగ్,శ్రీనివాస్ హేమన్ ధర్మవరం, కెమికల్ ఇంజనీరింగ్, రాళ్లపల్లె కుమార్ చౌదరి కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్,సంతోష్ జి, బయోటెక్నాలజీ , రోల్ ఆఫ్ హానర్ గోల్డ్ మెడల్ విజేతలు (పి జి అండ్ పి హెచ్ డి) పి జీ మనీషా వర్ష్ని, ఎం సి ఎ (కంప్యూటర్ సైన్స్, ఇంజనీరింగ్), పి హెచ్ డి: కుమార్, కెమిస్ట్రీ లు స్వీకరిస్తారు.

# కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్కులో అభివృద్ధి పనులు చేపట్టండి





**-వరంగల్ జిల్లా కలెక్టర్ డా.సత్య శారద**
**-టెక్స్ టైల్ పార్కు లో నాలా పనుల బలోపేతం పై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశం....**
**-యంగ్ వన్ ప్రతినిధులతో సమావేశం....**

**వరంగల్ 29 నవంబర్ (తరంగాలు) :**
కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్కు లో చేపట్టాల్సిన పనులను వరంగల్ జిల్లా కలెక్టర్ డా.సత్య శారద పరిశీలించారు.శుక్రవారం కాకతీయ మేఘా టెక్స్ టైల్ పార్క్ లో కలెక్టర్ క్షేత్ర స్థాయి లో పర్యటించి కొనసాగుతున్న చేపట్టాల్సిన పనులను అధికారులను అడిగి తెలుసుకొని వేగవంతం గా పూర్తి చేయుటకు తగు సూచనలు చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గత జూన్ నెలలో కాకతీయ మెగా టెక్స్టైల్ పార్కు ను ముఖ్యమంత్రి సందర్శించి సూచించిన వివిధ అభివృద్ధి పనులకు సంబంధించి భూ నిర్వాసితులకు పట్టా సర్టిఫికెట్ల జారీ చేయాల్సిన



అవసరం ఉందని ఇట్టి నేపథ్యం లో నిర్వాసితుల ప్లాట్లను సందర్శించి వారికి అందజేసే స్థలాలు (ప్లాట్లు) ప్రాంతం లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ప్రభుత్వ పాఠశాల భవనాల నిర్మాణాలకు స్థల పరిశీలన చేసిన తరుణం లో కలెక్టర్ పరిశీలించారు. భారీ వర్షాలు కురిసే నేపథ్యంలో బొల్లికుంట (పైనుండి) నుండి వచ్చే వరద (వర్షం) నీరు సంగెం శాయంపేట శివారు టెక్స్టైల్ పార్క్ మీదుగా నాలా నుండి ఎలుగురు రంగం పేట కు వెళ్ళడం జరుగుతుందని, టెక్స్టైల్ పార్క్ లో వరద నీరు చేరకుండా అట్టి నాలాను బలోపేతం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.160 కోట్లు విడుదల చేసిన నేపథ్యంలో ఇరిగేషన్ డిపార్ట్మెంట్ వారితో కలిసి కలెక్టర్ పరిశీలించి పనులను వెంటనే ప్రారంభించాలని ఇంజనీరింగ్ ఆదేశించారు.దక్షణ కొరియా కు చెందిన యంగ్ వన్ కంపెనీ నిర్వహిస్తున్న పనులను పరిశీలించి కంపెనీ ప్రతినిధులతో నిర్వహించిన సమావేశం లో కలెక్టర్ పాల్గొని వారికి అవసరమగు వసతులను గురించి అడిగి తెలుసుకున్నారు. లేఅవుట్ కు సంబంధించిన పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని జోనల్ మేనేజర్ ను ఈ సందర్భం గా కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఆర్ డి ఓ సత్యపాల్ రెడ్డి, జోనల్ మేనేజర్ అజ్మీరా స్వామి, ఇరిగేషన్ డిఈఈ సునీత, తహసీల్దార్ రియాజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయండి









**-వరంగల్ జిల్లా కలెక్టర్ డా.సత్య శారదా**

**వరంగల్ 29 నవంబర్(తరంగాలు ) :**
వరంగల్ నగరం లో ఎంజీఎం ఆసుపత్రిలో రోగుల సౌకర్యార్థం చేపడుతున్న అభివృద్ధి, మరమ్మత్తు పనులను వేగవంతంగా పూర్తి చేయాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డా.సత్య శారద అధికారులను ఆదేశించారు.శుక్రవారం ఎం జీ ఎం ఆసుపత్రి ఆవరణ లో కొనసాగుతున్న అభివృద్ధి పనులను క్షేత్ర స్థాయి లో పరిశీలించిన కలెక్టర్ సమర్థవంతంగా నిర్వహించుటకు అధికారులకు తగు సూచనలు చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ ఆసుపత్రి ఆవరణలో కొనసాగుతున్న ఇందిరమ్మ క్యాంటీన్ నిర్మాణ పనులను పరిశీలించి ఆసుపత్రికి వచ్చే రోగులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సౌకర్యవంతం గా నిర్మాణాలు చేపట్టాలని సూచించారు.అనంతరం ఆసుపత్రి ఆవరణ లో నూతనంగా నిర్మించిన 6 ఓపి రిజిస్ట్రేషన్ కౌంటర్ లను కలెక్టర్ పరిశీలించారు. ఇటీవల పునరుద్ధరించి సుందరీకరించిన పేషెంట్ వెయిటింగ్ హాలు, వయోవృద్ధుల కోసం నిర్మించిన ఓపి గది తోపాటు రోగుల అవసరార్థం నిర్మించిన టాయ్ లెట్ల ను పరిశీలించిన కలెక్టర్ త్వరగా రోగులకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు.డయాలసిస్ విభాగంలో నీటి కొరత వల్ల డయాలసిస్ జరగడం లేదని కలెక్టర్ దృష్టికి రోగులు తీసుకువెళ్లగా స్పందించిన కలెక్టర్ బోర్ వెల్ తో పాటు పైప్ లైన్ వేయించడం జరిగిందని ఇందుకు సంబంధించిన నిర్మాణ పనులు వేగంగా పూర్తి చేసి తక్షణమే డయాలసిస్ ప్రక్రియ మొదలు పెట్టాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఇన్చార్జి సూపరిండెంట్ డా.కిషోర్ కుమార్,ఆర్ ఎం ఓ లు మురళి, శ్రీనివాస్,శశి, డి ఎంసీ రేణుక తహసిల్దార్ ఇక్బాల్ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ కార్యకర్తలను కాపాడుకుంటాం

**-మాజీ ఎంపీటీసీ శివరాత్రి కవిత సాగర్**

**సంస్థాన్ నారాయణపురం 29 నవంబర్ (తరంగాలు)**
సంస్థాన్ నారాయణపురం మండలంలోని బిఆర్ఎస్ కార్యకర్తలకు ఏలాంటి ఆపద వచ్చిన పార్టీ తరఫున అండగా నిలబడతామని గుడిమల్కాపురం మాజీ ఎంపీటీసీ కవిత సాగర్ అన్నారు.గుజ్జ గ్రామంలో ఇటీవల మృతి చెందిన బిఆర్ఎస్ కార్యకర్తలు వసుకుల చిన్న మల్లయ్య, నర్సింహా కుటుంబానికి రూ.15 వేలు,చాడ ఎల్లమ్మ,గోపాల్ కుటుంబానికి రూ.10వేలు,ఎర్ర మల్లమ్మ,ముత్తయ్య కుటుంబానికి రూ.10వేలు రూపాయలును కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ పిఎస్ఏ చైర్మన్ గడ్డం మురళీధర్ రెడ్డి,గ్రామ శాఖ అధ్యక్షుడు గంగాదేవి సత్తయ్య, కార్యదర్శి ఏర్పుల సైదులు, మాజీ సర్పంచ్ యాదవ రెడ్డి, సింగల్ విండో డైరెక్టర్ ఎర్ర శ్రీశైలం, ఉపాధ్యక్షులు మైల రాజేందర్ రెడ్డి, ఎర్ర నాగేష్,మునుగోడునియోజకవర్గ బిఆర్ఎస్వి కార్యదర్శి గుమ్మల్ల ప్రవీణ్,దేవాలయ కమిటీ మాజీ చైర్మన్ ఏనుగుల చిరంజీవి,గ్రామ శాఖ మాజీ అధ్యక్షుడు రాచకొండ రాజు గంగాదేవి నరసింహ,ఏర్పుల గాలయ్య, వసుకుల ముత్యాలు,గంగాదేవి కిష్టయ్య, గంగాదేవి స్వామి,బొల్లం ఎల్లయ్య,ఎర్ర సురేష్,చాడ నరసింహ,ఎర్ర రాంబాబు,సయ్యద్ అలీ,ఎనుగుల లింగస్వామి,ఏనుగుల మచ్చేందర్,వసుకుల రాములు, తదితరులు పాల్గొన్నారు.

## 2'50'000 రూపాయల ముఖ్యమంత్రి సహాయనిధి(ఎల్ ఓ సి) అందజేత



**కూకట్ పల్లి 29 నవంబర్ (తరంగాలు) :**
బేగంపేట్ డివిజన్ లో నివాసం ఉంటున్న వెంకటేష్ రెడ్డి ,ఆక్సిడెంట్ కావడంతో నిమ్స్ హాస్పిటల్ లో చేరడం జరిగింది. వారి సోదరుడు అభినాశ్ రెడ్డి కూకట్ పల్లి లోని గొట్టిముక్కల వెంకటేశ్వరరావు కార్యాలయం లో సంప్రదించగా కూకట్ పల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ ద్వారా ముఖ్యమంత్రి సహాయ నిది కి అప్లై చేయడం జరిగింది.. వారికి 2,50,000 రూపాయల ఎల్ ఓ సి మంజూరు అయ్యింది..ఆ ఎల్ ఓ సి లెటర్ ను కూకట్పల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ చేతుల మీదుగా వారి సోదరుడు అభినాష్ రెడ్డి కి అందజేయడం జరిగిందిఈ కార్యక్రమం లో అరుణ్, లక్ష్మయ్య, సాధు ప్రతాప్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, బండి రమేష్ కి గొట్టుముక్కల వెంకటేశ్వర రావు కి కృతజ్ఞతలు తెలియజేశారు.

## సత్యనారాయణవ్రత కార్యక్రమంలో పాల్గొన్న కొలన్ హన్మంత్ రెడ్డి



**కుత్బుల్లాపూర్ 29 నవంబర్ (తరంగాలు) :**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 130 డివిజన్ సుభాష్ నగర్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు గోగికర్ కరణ్ స్వగృహమున సత్యనారాయణవ్రత కథ ఏర్పాటు చేసుకున్న సందర్భంగా ప్రత్యేక పూజలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు యూసుఫ్,అఫ్సర్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు గురువా రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, నాగరాజు, అనిల్ రెడ్డి, ఎన్ ఎంసీ మైనారిటీ ప్రెసిడెంట్ అంజాద్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత



**మోత్కూరు 29 నవంబర్ (తరంగాలు) :**
మోత్కూరు మండలంలోని అనాజీపురం గ్రామానికి చెందిన కుమ్మరి కుంట్ల నర్సిరెడ్డి (33) ఇటీవల మృతి చెందగా శుక్రవారం మృతుని తల్లిని పరామర్శించి 2006-07 బ్యాచ్ కి చెందిన జడ్పీ హై స్కూల్ పొడిచేడు పూర్వపు క్లాస్ మెట్స్ 21 వేల రూపాయలు మృతుడి తల్లి కి అందజేశారు.

## శంషాబాద్ దీక్షాదివాస్ కు తరలివెళ్ళిన ఎల్ బి నగర్ బిఆర్ఎస్ నాయకులు



**ఎల్, బి, నగర్, 29 నవంబర్ (తరంగాలు) :**
బీఆర్ ఎస్ పార్టీ దీక్షాదివాస్ కార్యక్రమంలో భాగంగా ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్ర వారం ఎంఎల్ ఏ క్యాంపు కార్యాలయం నుంచి శంషాబాద్లో ఉన్న భారస పార్టీ కార్యాలయం వరకు ర్యాలీగా బయలుదేరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ ఎస్ పార్టీ నాయకులు. కార్యకర్తలు కలిసి భారీ ర్యాలీతో ఎంఎల్ ఏ సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో బయలు వెళ్ళారు.